R.N.I.NO : APTEL16159

# జనసూర్య శ్రీ

janasurya. com

సంపుటి : 2 | సంచిక : 141 | అనంతపురము | సంపాదకులు : ఓగేటి భాస్కర | శుక్రవారం 8 సెప్టెంబర్ 2023 | పేజీలు -10 | వెల : 5



# ప్రజలే నా బలం

- అంటూ వైఎస్ జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డ చంద్రబాబు
- రాష్ట్రాన్ని, పౌరులను కాపాడడమే తన ముందున్న లక్ష్యమని
- వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజల్లో ఐక్యత అవసరం
- వైఎస్ జగన్‌కు పోలీసు బలగాలు, ఆర్థిక వనరులు ఉండవచ్చు
- మాత్రం తనకు ప్రజల నుంచి అపారమైన మద్దతు ఉంది
- అనంతపురం జిల్లాలో చంద్రబాబు పర్యటన
- కృష్ణాష్టమి సందర్భంగా ఇస్కాన్ ఆలయంలో పూజలు

అనంతపురం

ఇటీవల అనంతపురం జిల్లా గుత్తిలో జరిగిన సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నాలుగున్నరేళ్లుగా అధికారంలో ఉన్న వైఎస్ జగన్ నేతృత్వంలోని ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రాన్ని, పౌరులను కాపాడడమే తన ముందున్న లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజల్లో ఐక్యత అవసరమని, రాష్ట్ర ప్రజలే తనకు బలం, మద్దతు అని పేర్కొన్నారు. వైఎస్ జగన్‌ను సైకో జగన్ అని చంద్రబాబు కించపరిచేలా మాట్లాడారు. వైఎస్ జగన్‌కు పోలీసు బలగాలు, ఆర్థిక వనరులు ఉండవచ్చని, అయితే చంద్రబాబు మాత్రం తనకు ప్రజల నుంచి అపారమైన మద్దతు ఉందని, అదే తన బలమని ఆయన ఆరోపించారు. ప్రజలు ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితులను చూసి తాను 'బాధూడే బడుదు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని మాజీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**కృష్ణాష్టమి సందర్భంగా ఇస్కాన్ ఆలయంలో పూజలు**

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా అనంతపురంలోని ఇస్కాన్ శ్రీకృష్ణ మందిరాన్ని దర్శించారు. ఆలయవర్గాలు చంద్రబాబుకు స్వాగతం పలికాయి. కృష్ణాష్టమి నేపథ్యంలో -మిగతా2లో



## మా మొదటి ఓటు జనసేనకే

- క్యాంపెయిన్ పోస్టర్ విడుదల
- తెనాలిలోని జనసేన కార్యాలయంలో విడుదల చేసిన నాదెండ్ల మనోహర్
- బంగారు భవిష్యత్తు కోసం యువత జనసేనకే ఓటేస్తారన్న నాదెండ్ల
- ప్రతిపక్షాలపై వైసీపీ దాడులు చేయడంతో పాటు తప్పుడు కేసులు పెడుతోందని ఆరోపణ

గుంటూరు

తమ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ గతంలో భీమవరం, విశాఖపట్నంలలో పర్యటించినప్పుడు వైసీపీ నేతలు రెచ్చగొట్టడంతో పాటు దాడులు చేశారని, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం ఆయన గుంటూరు జిల్లా తెనాలిలోని జనసేన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ... ప్రతిపక్షాలపై దాడులు చేయడంతో పాటు తప్పుడు కేసులు పెట్టే కొత్త సంప్రదాయానికి వైసీపీ ప్రభుత్వం తెరతీసిందన్నారు. గతంలో జనసేనానిపై, ఇప్పుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పాదయాత్రలోను వైసీపీ అల్లరి మూకలు అలాగే చేస్తున్నాయని విమర్శించారు. లోకేశ్ పర్యటన సందర్భంగా వైసీపీ నేతల చర్యలను, -మిగతా2లో

## తిరుగుబాటు చేయాల్సిన సమయం వచ్చింది

- జగన్‌పై లోకేష్ ఘాటు విమర్శలు
- 207 రోజులుగా నేను చేస్తున్న పాదయాత్రలో జగన్ పెట్టిన ఫిష్ ఆంధ్రా పాయింట్లు మూతబడే ఉన్నాయి
- చెరువులను పెత్తందారులకు అప్పజెప్పేందుకు జీఓ 217ను తెచ్చారు
- టీడీపీ అధికారంలో ఉండగా 75శాతం సబ్సిడీతో బోట్లు, వలలు ఇచ్చాం
- జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక విదేశీ విద్యా పథకం రద్దు చేశారు



రాజమండ్రి

"చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏపీ మత్స్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉండేది. జగన్ సీఎం అయ్యాక ఏపీని ఫినిష్ ఏపీగా మార్చేశారు. 207 రోజులుగా నేను చేస్తున్న పాదయాత్రలో జగన్ పెట్టిన ఫిష్ ఆంధ్రా పాయింట్లు మూతబడే ఉన్నాయి. చెరువులను పెత్తందారులకు అప్పజెప్పేందుకు జీఓ 217ను తెచ్చారు. మేం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఈ జీఓ 217ను రద్దు చేసి మత్స్యకారులకే చెరువులు వచ్చేలా చర్యలు తీసుకుంటాం. టీడీపీ అధికారంలో ఉండగా 75శాతం సబ్సిడీతో బోట్లు, వలలు ఇచ్చాం. మేం అధికారంలోకి వచ్చాక మత్స్యకారులకు -మిగతా2లో



## 21 ఏళ్లు నిండితే అమెరికాను వీడాల్సిందే

అమరావతి, సెప్టెంబర్ 7,( జన సూర్య శ్రీ ప్రత్యేక ప్రతినిధి):-

అమెరికాలో ఏళ్ల తరబడి తాత్కాలిక వీసాతో జీవనం సాగిస్తున్న తల్లిద్రండుల పిల్లలకు కొత్త సమస్య వచ్చి పడింది. ప్రస్తుతం వివిధ హోదాల్లో హెచ్-1 బీ వీసాతో అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న వారి సంతానానికి అక్కడి ప్రభుత్వం హెచ్-4 (డిపెండెంట్ వీసా) జారీ చేస్తుంది. కానీ, వారు కేవలం 21 ఏళ్లు వచ్చే వరకు మాత్రమే తమ తల్లిదండ్రులతో కలిసి ఉండవచ్చు. అప్పటి లోగా అదృష్టవశాత్తు గ్రీన్ కార్డ్ వస్తే శాశ్వతంగా నివసించే -మిగతా2లో

## తిరుమల నో ప్లై జోన్ కాదు..

-2లో

## చంద్రబాబు నిప్పో తుప్పో నాకన్నా మీకే తెలుసు



- ప్రజలకు ఇంకా బాగా తెలుసు
- గుంటూరులో గురువారం మంత్రి ప్రెస్ మీట్
- చంద్రబాబును అరెస్టు చేస్తారా అంటూ విలేకరి ప్రశ్న
- రైతులకు సూచనలు చేసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామన్న మంత్రి
- నాగార్జున సాగర్ ఆయకట్టులో ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచన

గుంటూరు

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై మంత్రి అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు నిప్పో తుప్పో నాకన్నా మీకే బాగా తెలుసంటూ విలేకరులతో వ్యాఖ్యానిం చారు. వార్తలు చూస్తున్న జనాలకు ఇంకా బాగా తెలుసని చెప్పారు. గురువారం గుంటూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. సాగునీటి శాఖ బాధ్యతలు చూస్తున్న మంత్రి అంబటి.. నాగార్జున సాగర్ ఆయకట్టు రైతులకు పలు సూచనలు చేసేందుకు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. సాగర్ ఆయకట్టు కింద ఈసారి ఆరుతడి పంటలు -మిగతా2లో

## ఎగిరెగిరి పడ్డ టమాటా..

- నిన్నటి వరకు రూ.200 పలికిన టమాటా..
- ఇప్పుడు ధర లేక రోడ్లపై పారబోత!
- టమాటాకు ధర లేక రోడ్ల మీద పారబోస్తున్న రైతులు
- కనీసం ఖర్చులు కూడా రావడం లేదని ఆవేదన
- ప్యాపిలి మార్కెట్‌లో కిలో టమాటా ధర కేవలం రూ.3

2



# ప్రతీ నిబంధననూ మార్గదర్శి ఉల్లంఘించింది

**విజయవాడ:** సీఐడీ విచారణపై తప్పుడు కథనాలు రాస్తున్నారని ఏపీ సీఐడీ అడిషనల్ డీజీపీ ఎన్ సంజయ్ పేర్కొన్నారు. మార్గదర్శి పెద్ద స్కాం అని, చాలా నిబంధనలు అతిక్రమించిందని తెలిపారు. మార్గదర్శి మోసాలపై ప్రజలకు నిజాలు తెలియాలని అన్నారు. కోట్ల రూపాయలు కట్టిన బాధితులకు మార్గదర్శి నుంచి వేలల్లో మాత్రమే ముట్టిందన్నారు. మార్గదర్శి మోసాలపై కొన్ని పత్రికలు తప్పుడు కథనాలు రాస్తున్నాయని మండిపడ్డారు. చిట్స్ నిబంధనలను మార్గదర్శి పాటించడం లేదని విమర్శించారు. మార్గదర్శి మోసాలపై ఐటీ, ఈడీలకు సమాచారమిచ్చామని సంజయ్ తెలిపారు. కోటికి పైగా చిట్స్ వేసిన బాధితులు 800 మందికి పైగా ఉన్నారని అన్నారు. సీఐడీ అడిషనల్ డీజీపీ మాట్లాడుతూ.. 'అన్ని రూల్స్ పాటిస్తున్నామని చెబుతూ మోసం చేస్తున్నారు. ఆక్షన్ జరపకుండా నెలలపాటు పొడిగిస్తున్నారు. 40 శాతం చిట్ గ్రూపుల్లో చందాదారులే లేరు. కంపెనీనే సొంతంగా చిట్స్‌ను తీసుకుంటుంది.

**ప్రతి చిట్ గ్రూపులో మోసాలు**

'చెక్ ప్రిపేర్ అయినా లెడ్జర్‌లో వివరాలు పొందుపరచడం లేదు. చందాదారులను బెదిరిస్తూ చిట్ అమౌంట్ ఇవ్వకుండా వేధిస్తున్నారు. ప్రతి చిట్ గ్రూపులో మోసాలు బయటపడ్డాయి. గోస్ట్ సబ్ స్క్రైబర్స్ పేరుతో కంపెనీనే డబ్బులు తీసుకుంటుంది. కొన్ని ప్రాంతాల్లో మార్గదర్శిపైపోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు నమోదయ్యాయి. కొందరు చిట్ వేయకున్నా వారి పేరుతో చిట్స్ నడుస్తున్నాయి. దీనిపై ఫిర్యాదు చేశారు. కేసు నమోదైంది.




**అక్రమాలను కవర్ చేసుకుంటూ వార్తలు**

మార్గదర్శిలో అక్రమాలపై కవర్ చేసుకుంటూ ఈనాడులో రాసుకుంటున్నారు. మార్గదర్శికి అనుకూలంగా.. చిట్ ఫండ్ నిర్వహణలో తప్పులు లేనట్లు సొంత పేపర్‌లో రాశారు. మేము రాసిందే కరెక్ట్ అన్న ధోరణిలో రామోజీ, శైలజా కిరణ్‌లు ఉన్నారు. ఈనాడు రాస్తోంది కరెక్ట్ కాదు. అందుకే ప్రజలకు వివరాలు వెల్లడిస్తున్నాం. విచారణకి సహకరించరు.. పైగా రామోజీరావు, శైలజ కిరణ్‌లను మేము ప్రశ్నించకూడదు అంట, మార్గదర్శి చిట్స్ కార్యాలయాలలో తనిఖీలు చేయకూడదట. సీఐడీ బ్రాంచ్‌లలో తనిఖీ చేసినప్పుడు మార్గదర్శి రోజువారీ కార్యకలాపాలకి ఆటంకాలు సృష్టిస్తున్నారని తప్పువు వార్తలు రాస్తున్నారు.

**3 వేల మందికి ఆ విషయమే తెలీదు**

మార్గదర్శిలో జరిగిన బిజినెస్‌లోనే అక్రమాలు జరుగుతున్నాయి. కోటికి పైగా చిట్‌లో పాల్గొన్న వాళ్లు 800 మందికి పైగా ఉన్నారు. మార్గదర్శిలో చిట్స్ కడుతున్నట్లు దాదాపు 3 వేల మందికి తెలియనే తెలియదు. వంద మంది ఘోస్ట్ సబ్ స్క్రైబర్స్‌ను గుర్తించి విచారించాం. ఘోస్ట్ సబ్ స్క్రైబర్స్‌కు తెలియకుండా వారి ఆధార్, ఇతర వివరాలని మార్గదర్శి వాడుకుంటోంది. ఒక్కో కంపెనీ 20,30, 50 చిట్లు ఎలా వెయ్యగలిగింది.

**శైలజా పీఎం నుంచి బెదిరింపు ఫోన్లు**

జగజ్జనని కేసులో 9 కోట్ల ఆస్తులు అటాచ్ చేశాం. అనుమతులు లేకుండా చిట్ గ్రూప్‌ను ప్రారంభించారు. వేలం జరగకుండా నాలుగైదు చిట్లు ఎలా కట్టించుకుంటారు. అన్నపూర్ణ దేవిని శైలజ కిరణ్ పీఏ శశికళ నుంచి బెదిరింపు ఫోన్లు వెళ్తున్నాయి. ఇది సీఐడీ విచారణను అడ్డుకోవడం కాదా?. 3 వేల మందికి చిట్ కడుతున్నట్టు వాళ్ళకే తెలియదు. 800 మంది అత్యధిక డబ్బులతో నడుస్తున్న చిట్‌ల వివరాలను ఇన్‌కం ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు పంపాం. విజయవాడలో ఒక బిల్డర్ 50 కోట్ల చిట్‌లు వేస్తున్నారు. అవి నగదా, చెక్‌ల రూపంలో చెల్లిస్తున్నారా..? అని విచారిస్తున్నాం' అని తెలిపారు. అన్నపూర్ణ దేవి ఇచ్చిన ఫిర్యాదు పై విచారణ జరిపాం. ఫిర్యాదుదారు కుమార్తె ప్రియాంక సంతకాన్ని ఫోర్జరీ చేశారు. విదేశాల్లో ఉన్న ప్రియాంక సంతకాన్ని ఫోర్జరీ చేశారు. వాళ్ళు ఫోర్జరీ సంతకంతో నష్టానికి వేలం పాట పాడించారు. మార్గదర్శి బ్రాంచ్ మేనేజర్లు ఏజెంట్లను మోసం చేస్తున్నారు. నరసరావుపేట బ్రాంచ్‌లో ఏజెంట్ సంతకాన్ని బ్రాంచ్ మేనేజర్ ఫోర్జరీ చేశారు.


## 21 ఏళ్లు నిండితే. అమెరికాను వీడాల్సిందే.

-మొదటి పేజి తరువాయి

హక్కు లభిస్తుంది. లేని పక్షంలో అమెరికాను వదిలి వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. హెచ్-1బీ వీసాతో యూ.ఎస్ లో విధులు నిర్వర్తిస్తున్న భారతీయుల సంఖ్య లక్షల్లో ఉందని ఇమిగ్రేషన్ అధికారులు అధికారికంగా తెలిపారు. వారితో పాటు డిపెండెంట్ వీసాపై ఉన్న పిల్లలు కూడా అదే సంఖ్యలో ఉంటారని అంచనా. ఇందులో 21 ఏళ్లకు చేరువైన యువత 1.34 లక్షల మంది దాకా ఉన్నారు. ప్రస్తుతం వీరంతా దేశాన్ని వీడే పరిస్థితితో ఉన్నారు. అక్కడి ప్రభుత్వ కఠిన నిబంధనల కారణంగా వారందరికీ గ్రీన్ కార్డు రావాలంటే కనీసం పలు సంవత్సరాలు పడుతుందని అంచనా. ఈ పరిణామంతో ఎన్నారై కుటుంబాల్లో కొత్త కలవరం మొదలైంది.

## తిరుమల నో ఫ్లై జోన్ కాదు.

**తిరుమల, సెప్టెంబర్ 7, (జన సూర్య శ్రీ ప్రత్యేక ప్రతినిధి):-** తిరుమల మీదుగా మరోసారి విమానం వెళ్లడం కలకలం రేపింది. ఇది ఆగమశాస్త్రం ప్రకారం విరుద్ధమని, విమానాలు తిరుమల మీదుగా ప్రయాణించకుండా చూడాలని టీటీడీ పలుమార్లు విమానయాన శాఖకు విజ్ఞప్తి చేసింది. అయితే తిరుమల నో ఫ్లై జోన్ కాదని, ఎయిర్ ట్రాఫిక్ పెరిగినప్పుడు తిరుమల మీదుగా రాకపోకలు తప్పవని అధికారులు చెబుతున్నారు. కాగా, గత 3 నెలల వ్యవధిలో నాలుగుసార్లు విమానాలు తిరుమల మీదుగా చక్కర్లు కొట్టాయి.



# ప్రజలే నా బలం

-మొదటి పేజి తరువాయి

ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి స్వయంగా వింజామర వీచారు. ఆలయ అర్చకులు చంద్రబాబుకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి చిత్రపటాలను బహూకరించారు.

అంతకుముందు ఆయన కల్యాణదుర్గంలో వ్యవసాయ సంక్షోభంపై నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, తాము అధికారంలోకి వచ్చాక రాయలసీమను ఉద్యాన హబ్ గా మార్చుతామని తెలిపారు. గతంలో తాము రైతులకు పెట్టుబడి రాయితీ ఇచ్చి ఆదుకున్నామని, పంట బీమా తీసుకువచ్చామని, ఈ రెండు ఇచ్చిన ఘనత తమదేనని అన్నారు.

చంద్రబాబుకు జేసీ ప్రభాకర రెడ్డి ఘన స్వాగతం..

ఆప్యాయంగా జేసీని దగ్గరకు తీసుకున్న చంద్రబాబు

అనంతపురం: కాశేపల్లి టోల్ ప్లాజా వద్ద టీడీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర రెడ్డి ఘన స్వాగతం పలికారు.

ఆప్యాయంగా చంద్రబాబు జేసీ ప్రభాకర రెడ్డిని దగ్గరికి తీసుకున్నారు. ప్రత్యేకంగా తయారు చేయించిన శాలువాను చంద్రబాబుకు కప్పిన జేసీ ప్రభాకర రెడ్డి స్వాగతం పలికారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు గుత్తి పట్టణానికి చేరుకున్నారు. చంద్రబాబుకు టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. గుత్తి పట్టణానికి టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీగా చేరుకున్నారు.

**300వాహనాలతో గుత్తి సభకు అర్బన్ టిడిపి శ్రేణులు**

గుత్తిలో భవిష్యత్తుకు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొనేందుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనున్నారు. ఈనేపథ్యంలో అర్బన్ టిడిపి శ్రేణులు ఆధ్వర్యంలో 300 వాహనాల తో భారీగా చంద్రబాబు కాన్వాయ్ ని అనుసరించి వెళ్లారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సాకేగంపన్న, తలారి ఆదినారాయణ, దేవల్ల మురళి, డిష్ నాగరాజు, సరిపూడి రమణ, నటేష్ చౌదరి, మార్కెట్ మహేష్, గుర్రం నాగభూషణ, ముక్తియార్, గోపాల్ గౌడ్, బోయపాటి బాలప్ప, రాజారావు, రఫీ, జే యం భాష, తెలుగు మహిళలు విజయ శ్రీ రెడ్డి స్వప్న, సంగా తేజస్విని, జానకి, సరళ, కృష్ణవేణి, వరలక్ష్మి, వెంకటలక్ష్మి, మణెమ్మ, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, మాజీ కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు విచారణ ఎదుర్కొంటారా?

**విజయవాడ:** టీడీపీ అధినేత చంద్రబాబు, ఎమ్మెల్యే బాలకృష్ణలను ఉద్దేశించి ఏపీ మంత్రి రోజా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రూ. 118 కోట్ల ముడుపుల కేసులో విచారణ ఎదుర్కొనే దమ్ము చంద్రబాబుకు ఉందా? అని ప్రశ్నించారు. చంద్రబాబు విచారణ ఎదుర్కొంటారా? లేక బాలకృష్ణలా మెంటల్ సర్టిఫికెట్ తెచ్చుకుంటారా? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనను అరెస్ట్ చేసే అవకాశం ఉందంటూ చంద్రబాబు చేస్తున్న వ్యాఖ్యలు సింపతీ కోసమేనని చెప్పారు. అలిపిరిలో బాంబు పేలినప్పుడే ఆయనపై సింపతీ రాలేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని చెప్పారు. చంద్రబాబు, నారా లోకేశ్ లను జైల్లో పెడితేనే ప్రజలకు మేలు అని అన్నారు. విజయ్ మాల్యా మాదిరి చంద్రబాబు విదేశాలకు పారిపోయే అవకాశం కూడా ఉందని ఆమె చెప్పారు. చంద్రబాబు అరెస్ట్ అయితే రాష్ట్ర ప్రజలు సంబరాలు చేసుకుంటారని, ఆయన జైలుకి వెళ్లడం ఖాయమని మంత్రి రోజా అన్నారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు జైలుకెళ్లితే ఎన్టీఆర్ ఆత్మ సంతోషిస్తుందన్నారు.

# తిరుగుబాటు చేయాల్సిన సమయం వచ్చింది

-మొదటి పేజి తరువాయి

జగన్ రద్దు చేసిన పథకాలను పునరుద్ధరిస్తాం. అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ కు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తాం. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక విదేశీ విద్యా పథకం రద్దు చేశారు. కానీ తన పిల్లలు ఇద్దర్నీ విదేశాల్లో చదివిస్తున్నారు. పేదోళ్ల బిడ్డలు విదేశాల్లో చదవకూడదన్నది జగన్మోహన్ రెడ్డి ఆలోచన. ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని కూడా జగన్మోహన్ రెడ్డి రద్దు చేశారు. 2014-19 మధ్యలో ముగ్గురికి ఎమ్మెల్యే సీట్లు ఇచ్చాం. " అని లోకేష్ అన్నారు.

"2019లో ఓ వ్యక్తి విశాఖలో గెలిచి పార్టీ నుంచి ఫిరాయించాడు నాయకులను తయారుచేసే పార్టీ టీడీపీ. మేం అధికారంలోకి వచ్చాక దామాషా ప్రకారం రాజకీయ అవకాశాలు ఇస్తాం. మత్స్యకారులను ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు తీసుకెళ్తాం. మేం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లో 2026 కల్లా ఫిషింగ్ హార్బర్ ను కట్టే బాధ్యతను మేం తీసుకుంటాం. ఆలయ ట్రస్టుబోర్డుల్లో జరుగుతున్న అవకతవకలను సరిచేస్తాం. వైసీపీ ప్రభుత్వం కులాల మధ్య చిచ్చుపెట్టేలా చేస్తోంది. మేం అధికారంలోకి వచ్చాక బటన్ సంక్షేమం కాకుండా సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల్లా పరుగులు పెట్టిస్తాం. మేం అధికారంలోకి వచ్చాక సైకో జగన్ నిలిపేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. వైసీపీ నాయకులు మాపై అక్రమ కేసులు పెట్టి మా వలంటీర్లను జైళ్లకు పంపి రాక్షసానందం పొందుతున్నారు.



ముఖ్యమంత్రి చేస్తున్న తప్పులను ఎత్తిచూపితే అనుచిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశామంటూ నాకు పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. కొంతమంది పోలీసుల వల్ల మొత్తం వ్యవస్థకే చెడ్డపేరు వస్తోంది. జగన్మోహన్ రెడ్డి అగ్నికుల క్షత్రియులకు చేసిన అన్యాయంపై తిరుగుబాటు చేయాల్సిన సమయం వచ్చింది." అని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

నర్సాపురం మండలం సరిపల్లిలో అగ్నికుల క్షత్రియులతో యువనేత నారా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు.

"పార్లమెంటు నియోజకవర్గంలో మా పిల్లలకు గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలి. మాకు రాజకీయ అవకాశాలు తక్కువ. మాకు దామాషా ప్రకారం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అవకాశాలు ఇవ్వాలి. మా జీవన ప్రమాణాలు పెరుగుదలకు మినీ హార్బర్ కట్టాలి. ఈ ప్రభుత్వం వచ్చాక వేటకు వెళ్లి ప్రమాదంలో చనిపోతే మాకు ఇన్సూరెన్స్ రావడం లేదు." అని అగ్నికుల క్షత్రియులు లోకేష్‌కు వివరించారు.

# చంద్రబాబు నిప్పో తుప్పో నాకన్నా మీకే తెలుసు..

-మొదటి పేజి తరువాయి

వేసుకోవాలని, వరి పంట వేయొద్దని చెప్పారు. నాగార్జున సాగర్ నీటిపై ఆధారపడిన భూముల్లో ఆరుతడి పంటలు వేసుకోవడం తప్ప శరణ్యం లేదని చెప్పారు. వారాబంది పద్ధతిలో నీటిని విడుదల చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. దీనిపై ఈ నెల 1న ముఖ్యమంత్రి జగన్ ను కలిసి మాట్లాడినట్లు వివరించారు.

మంత్రి మాట్లాడుతుండగా ఓ మీడియా సంస్థ ప్రతినిధి చంద్రబాబుకు ఐటీ నోటీసులు జారీ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. చంద్రబాబును అరెస్టు చేస్తారా అంటూ ప్రశ్నించారు. మంత్రి అంబటి స్పందిస్తూ.. ప్రస్తుతం రైతులు నష్టపోకుండా ముందస్తుగా హెచ్చరించేందుకే ఈ సమావేశం పెట్టామని చెప్పారు. రాజకీయాల గురించి మరోమారు మాట్లాడుకుందామని అంటూనే.. చంద్రబాబు నిప్పో తుప్పో మీకు తెలుసు, చూసే ప్రజలకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు.

**పవన్ కళ్యాణ్ ఎందుకు నోరు విప్పడం లేదు?**

చంద్రబాబు నాయుడు తనను అరెస్టు చేస్తారని చెప్పుకుంటూ ప్రజల్లో సానుభూతిని పొందే ప్రయత్నం చేస్తున్నారని.. తప్పుచేశారు కాబట్టే ఆయన భయపడుతున్నారని అన్నారు మంత్రి అంబటి రాంబాబు. చంద్రబాబు అధికారంలో ఉండగా అధికారాన్ని అడ్డం పెట్టుకుని అవినీతికి పాల్పడిన నేరానికి ఐటీశాఖ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో అరెస్టు భయం పుట్టుకున్న చంద్రబాబు ప్రజల వద్ద సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు అంబటి రాంబాబు. చట్టం దృష్టిలో చంద్రబాబు అయినా ఒకటే మరో బాబు అయిన ఒకటేనని చట్టం తన



పని తాను చేసుకుంటూపోతుందని ఆయన తప్పు చేశాడు కాబట్టే భయపడుతున్నారని నాకు అనిపిస్తోందన్నారు. బహుశా ఆయనను అరెస్ట్ చేస్తారని ఆయనకు కలవచ్చినట్టుంది. చంద్రబాబును అరెస్టు చేయాల్సిన అవసరం ఉంటే అరెస్టు చేస్తారు, అరెస్టు చేయాల్సిన అవసరం లేకపోతే అరెస్టు చేయరని అన్నారు.

అలాగని చట్టానికి అడ్డం వస్తే ఆయన్ని తప్పకుండా అరెస్టు చేస్తారని ప్రాథమిక ఆధారాలు లేనిదే ఎవరి మీద ఏ విధమైన కేసులు పెట్టరని అన్నారు. దీనిని అవకాశంగా తీసుకుని చంద్రబాబు ప్రజల్లో సానుభూతి పొందే మాటలు మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబు దొంగైనా పవన్ కళ్యాణ్ నోరు విప్పడు. చంద్రబాబు రూ. 118 కోట్లు ముడుపులు తీసుకున్నారన్న ఆధారాలున్నా కూడా పవన్ కళ్యాణ్ నోరు విప్పడు సరికదా ఆయన హీరోనే అంటాడని వాళ్ళిద్దరికీ ఉన్న సంబంధం అలాంటిదని వ్యాఖ్యానించారు.

# మా మొదటి ఓటు జనసేనకే

-మొదటి పేజి తరువాయి

పోలీసు కేసులను జనసేన ఖండిస్తోందని చెప్పారు. ప్రతిపక్షాల సభలు, ర్యాలీలలో వైసీపీ శ్రేణులు రెచ్చగొట్టే బ్యానర్లు కడుతున్నారన్నారు. దీనిపై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలన్నారు. మరో ఆరు నెలలు ఓపికపడితే రానున్న ఎన్నికల్లో జగన్‌ను ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. వచ్చే ఎన్నికల్లో తాము 'మా మొదటి ఓటు జనసేనకే' అనే నినాదంతో ముందుకు సాగుతామన్నారు. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు కీలకమేనని, యువత ఓటు కూడా చాలా కీలకమని నాదెండ్ల అన్నారు. రాష్ట్రంలో 4 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారని, వారు తమ మొదటి ఓటును వినియోగించుకోనున్న తరుణంలో వారిలో చైతన్యం నింపేలా




మా మొదటి ఓటు జనసేనకే ప్రచారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వారంతా మొదటి ఓటును వినియోగించుకొని తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవడానికి జనసేనకే ఓటేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

## పవన్ కల్యాణ్‌కు ఏమైనా ముడుపులు అందాయా?: వైసీపీ ఎంపీ నందిగం సురేశ్ ప్రశ్న

**చంద్రబాబుకు వచ్చిన నోటీసులపై పవన్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్న**

**నోటీసులకు సమాధానం చెప్పకుండా చంద్రబాబు తప్పించుకు తిరుగుతున్నారని విమర్శ**

**ఇప్పటికైనా చంద్రబాబు తన తప్పును ఒప్పుకోవాలన్న ఎంపీ నందిగం సురేశ్**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు ఐటీ నోటీసులపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించడం లేదని వైసీపీ ఎంపీ నందిగం సురేశ్ ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో పవన్‌కు ఏమైనా ముడుపులు అందాయా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఐటీ నోటీసులపై సమాధానం చెప్పకుండా తేలుకుట్టిన దొంగలా తిరుగుతున్నారన్నారు. కానీ ఇప్పుడైనా చంద్రబాబు తన తప్పును ఒప్పుకోవాలని హితవు పలికారు. ఐటీ శాఖ నోటీసులు పంపించడంతో ఆయన బాగోతం వెలుగులోకి వచ్చిందన్నారు. గత కొన్నిరోజులుగా చంద్రబాబు అవినీతి బయటకు వస్తోందన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం గురించి మాట్లాడే టీడీపీ అధినేత ఇప్పుడు దానిని ఎక్కడ పెట్టారో చెప్పాలన్నారు. ఆయనకు తన భవిష్యత్తు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. కోడ్ భాషలో ఆయన డబ్బులను సమకూర్చుకున్నారని ఆరోపించారు. తండ్రికి నోటీసులు రావడంపై నారా లోకేశ్ స్పందించాలన్నారు. రాష్ట్రంలో అల్లర్లు, గొడవలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఆయన చేస్తోంది ఓ పాదయాత్రనా? అని ఎద్దేవా చేశారు. ముడుపులు తీసుకున్నవారిలో లోకేశ్ కూడా ఉన్నారన్నారు.

## ఎస్వీ గోసంరక్షణశాలలో వైభవోపేతంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**తిరుపతి జిల్లా:** తిరుపతి శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. టీటీడీ ఛైర్మన్‌కు పూర్ణకుంభ స్వాగతం పలికిన అధికారులు.. శ్రీ వేణుగోపాల స్వామి వారి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. భూమన కరుణాకర రెడ్డికి అర్చకులు సంప్రదాయంగా తలపాగా చుట్టారు. గోపూజ, గోప్రదర్శనం చేసుకున్న తర్వాత పాలుపితికి, గోవులకు దాణా అందించారు టీటీడీ చైనర్మన్. అనంతరం శ్రీ వేంకటేశ్వర దివ్య మహావృత స్థూపం వద్ద నిర్వహించిన పూర్ణాహుతిలో పాల్గొన్నారు. టీటీడీ తరఫున చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రజలందరికీ గోకులాష్టమి శుభాభినందనలు తెలియశారు. పరమ పూజ్యమైన పండగ గోకులాష్టమి రోజున టీటీడీ గో సంరక్షణ శాలలో గోకులాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయని తెలిపారు. గోకులాష్టమి వేడుకలను టీటీడీ ఘనంగా నిర్వహించే ఆనవాయితీ కొనసాగుతోందన్నారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా సాహివాల్ జాతి గోవును టీటీడీ పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్న కారణంగా కేంద్ర ప్రభుత్వం రెండు రోజుల ముందే 40 కోట్ల రూపాయల గ్రాంట్‌ను గోశాలకు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. సనాతన భారతదేశంలో గాటికి ఆవు లేని ఇల్లు లేనేలేదు. అంతటి పరమ పవిత్రంగా కొలిచే హిందువులకు గోకులాష్టమి అత్యంత ముఖ్యమైనది. గోవులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరికీ ఉంది. నేను గతంలో టీటీడీ చైర్మన్‌గా ఉన్నప్పుడు వందేగోమాతరం పేరిట జాతీయ స్థాయిలో అంతర్జాతీయ సదస్సును నిర్వహించడం జరిగింది. దానికి ఇద్దరు నోబుల్ లారెన్స్ కూడా రావడం జరిగింది. గోవులను రక్షించుకోవాలని, గోవులు ఉత్పత్తి చేసేపదార్థాల ద్వారా మన ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపతాయని వంటి అనేక రకాలుగా సెమినార్ అభిప్రాయాలు, సూచానలు వెల్లువెత్తాయి. రెండు రోజుల పాటు జరిగిన సెమినార్‌లో మేధావులంతా పెద్ద ఎత్తున చర్చించిన కారణంగా మంచి అవుట్ పుట్ వచ్చింది. ఆ తరహా కార్యక్రమాలు ముమ్ముందు కూడా కొనసాగిస్తాం. గోవు మనదరికీ పూజ్యనీయమైన తల్లి లాంటిది.' అని భూమన పేర్కొన్నారు.

# రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే...




**తనకల్లు /నంబులపూలకుంట సెప్టెంబర్ 7 (జన సూర్య శ్రీ)** నంబులపూలకుంట మండలం, నంబులపూలకుంట-1 సచివాలయం పరిధిలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవసాయానికి పెద్ద పీట వేశారని, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమగు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు,కేంద్రాలలోనే అందుబాటులో ఉంచారన్నారు. గతంలో విత్తనాకాయలను తీసుకోవాలి అంటే మండల కంద్రంలో రోజుల తరబడి ౖరైతులు వేచి ఉండే పరిస్థితి ఉండేది, ప్రస్తుతం ఆ పరిస్థితికి విముక్తి కలిగించి రైతు భరోసా కేంద్రాలలోనే విత్తన కాయలను అందుబాటులో ఉంచడం, వ్యవసాయసానికి అవసరమైన వ్యవసాయ పనిముట్లు, క్రిమిసంహారక మందులను సబ్సిడీ ధరలకు అందజేయడం, రైతు తాను పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతు భరోసా కేంద్రంలోని ప్రభుత్వం కొనుగోలు చేసేయడం జరుగుతున్నదన్నారు. గతంలో జన్మభూమి కమిటీల ద్వారా ఏ విధంగా ఇబ్బంది పెట్టారో ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. నేడు ఆ పరిస్థితికి పూర్తిగా స్వస్తి చెబుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి నేరుగా సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతున్నదన్నారు. అనంతరం మంచి భవనాన్ని నిర్మించిన కాంట్రాక్టర్ ను దృశ్యాలువతో సన్మానించి అభినందించారు. అక్కడే రైతులకు పంపిణీ చేయు విత్తన కాయలను ఎమ్మెల్యే చేతుల మీద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, జె సి ఎస్ ఇన్చార్జులు, వివిధ శాఖల చైర్మన్ లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సోషియల్ మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, సంబంధిత అధికారులు మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బాధితలను అన్ని విధాల ఆదుకుంటాం....





**పరాకాష్టకు చేరిన వైసిపి నాయకుల దౌర్జన్యం**

**మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పరామర్శ**

**అనంతపురం సెప్టెంబర్ 7 జన సూర్య శ్రీ:** ధర్మవరం నియోజకవర్గం వెంకట గారి పల్లెలో వైసీపీ నాయకుల దౌర్జన్యం పరాకాష్టకు చేరినట్లే. ఒక కమ్యూనిటీ హాల్ విషయంలో వైసీపీ నాయకులు శేషన్న కుమారులు బాబు, నాగరాజు, నాగభూషణ లను పోలీసులచే పిలిపించి పోలీసులు ఎదుటే వైసిపి నాయకులు , కొంతమంది గుండాలు కలసి దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. కనీసం స్త్రీలు అని కూడా చూడకుండా నానా దుర్భాషలు ఆడినట్టు బాధితులు మీడియా ముందు వాపోయారు. ఈ వ్యవహారం అంతా ఎమ్మెల్యే కేతిరెడ్డి కనుసన్నల్లో , సీఐ ఆరోహణరావు నేతృతంలో జరుగుతోందని బాధితులు తెలిపారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులే ఈ విధంగా చేస్తే ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే నియమించిన ఐ సి టి సి అధికారి తీవ్రంగా గాయపడిన వారిని హాస్పిటల్ లో జాయిన్ చేసుకోకుండా స్వల్ప గాయాలంటూ పంపివేసి, స్వల్పంగా గాయపడిన వైసిపి నాయకులను జాయిన్ చేసుకొని పెద్ద పెద్ద కట్లు కట్టి కేసును తప్పుదోవ పట్టే విధంగా ప్రవర్తిస్తున్నారని బాధితులు తెలిపారు. విదిలేని పరిస్థితుల్లో మెరుగైన చికిత్స కోసం వాదితుల బంధువులు అనంతపురంలోని సర్వజన ఆస్పత్రిలో చేర్పించినట్టు తెలుస్తోంది. గురువారం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ సర్వజన ఆస్పత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు

# ఒకవేళ విజ్ఞప్తి వస్తే..
# ఇండియా పేరు మార్పుపై ఐరాస స్పందన



**న్యూయార్క్:** కేంద్ర ప్రభుత్వం.. ఇండియా అనే పేరును భారత్‌గా మారబోతోందన్న ఊహాగానాలపై విస్తృత స్థాయిలో చర్చ నడుస్తున్న వేళ ఐక్యరాజ్య సమితి స్పందించింది. అలాంటి విజ్ఞప్తి ఏదైనా తమ దాకా వస్తే.. తప్పకుండా పరిశీలిస్తామని తెలిపింది. దేశాలు తమ తమ పేర్లను మార్చుకునే క్రమంలో.. ప్రపంచ దేశాల సమాఖ్య ఐక్యరాజ్య సమితికి విజ్ఞప్తులు పంపుతుంటాయి కూడా. ఐరాస గనుక ఆ విజ్ఞప్తిని అధికారికంగా అంగీకరిస్తే.. అప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా ఆ దేశాన్ని కొత్త పేరుతోనే పిలుస్తుంటారు. ఇదే విషయాన్ని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ ఉపప్రతినిధి ఫర్హాన్ హక్ ప్రస్తావించారు. " చివరిసారిగా.. టర్కీ దేశం కూడా తుర్కియేగా తమ పేరును మార్చాలని ఐరాసకు విజ్ఞప్తి పెట్టుకుంది. అలా ఇండియా కూడా అలాంటి విజ్ఞప్తి ఏదైనా చేస్తే.. తప్పక పరిశీలిస్తాం. ఇండియా మాత్రమే కాదు ఏ దేశం అలా రిక్వెస్ట్ పంపినా పరిశీలిస్తాం" అని తెలిపారు. కిందటి ఏడాది టర్కీ తుర్కియేగా తమ దేశం పేరును మార్చుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు దేశంలో పేరు మార్పు అంశం రాజకీయదుమారానికి తెర తీసింది. ఈనెల 9-10 తేదీల్లో ఢిల్లీలో జరగబోయే జీ20 సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన విందు ఆహ్వాన పత్రికల్లో 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ఉండటంతో ఈ అంశం కాస్తా తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో కేంద్రంపై విరుచుకుపడుతోంది. బీజేపీ ఆ విమర్శలకు కౌంటర్ ఇస్తోంది. అయితే.. విపక్ష ఇండియా కూటమిలోని కొన్ని పార్టీల నేతలు భారత్ అనే పేరు మార్పుపై సానుకూల వ్యాఖ్యలు చేస్తుండడం గమనార్హం. మరోవైపు ప్రధాని మోదీ ఈ విషయంలో కేంద్ర మంత్రులకు దిశానిర్దేశం చేశారు. పేరు మార్పు విషయంలో వివాదాలకు దూరంగా ఉండాలని మంత్రులను కోరారాయన.

## ఇండియా పేరు మార్చడంపై తెలివిగా స్పందించిన చైనా

**పేరు మార్చడం కంటే ముఖ్యమైన అంశాలు ఎన్నో ఉన్నాయంటూ పెదవి విరుపు**

**భారత్ తన ఆర్థిక వ్యవస్థను సమగ్రంగా సంస్కరించగలదా? అంటూ సవాల్**

**1991 తర్వాత ప్రతిష్టాత్మక సర్కారుగా కితాబు**

ఇండియా పేరును భారత్ గా కేంద్ర సర్కారు మార్చనుందంటూ వస్తున్న వార్తలపై స్వదేశంలో విపక్షాలు మండి పడుతుండగా.. పొరుగు దేశం చైనా కూడా ఇంచుమించు భారత విపక్షాల వైఖరినే ప్రదర్శించినట్టు కనిపిస్తోంది. దేశం పేరు మార్చడం కంటే ముఖ్యమైన వేరే అంశాలు భారత్ ముందున్నాయంటూ పరోక్ష అక్కసు వెళ్లగక్కింది. చైనా సర్కారు మౌత్ పీస్ గా భావించే గ్లోబల్ టైమ్స్ లో ఈ మేరకు ఓ పెద్ద కథనమే ప్రచురితమైంది. భారత్ జీ20 సదస్సును అంతర్జాతీయంగా తన పలుకుబడిని పెంచుకునే అవకాశంగా భావిస్తున్నట్టు పేర్కొంది. అయితే, పేరు కంటే ముఖ్యమైన అంశాలపై దృష్టి పెట్టాలని సూచించింది. భారత్ 1947కు పూర్వం నాటి ఛాయలతో కూడిన ఆర్థిక వ్యవస్థను సమగ్రంగా సంస్కరించగలదా? అన్నదే కీలకమని పేర్కొంది. విప్లవాత్మకమైన సంస్కరణ లేకుండా భారత్ విప్లవాత్మకమైన అభివృద్ధిని చూడలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అంతర్జాతీయంగా పెరుగుతున్న ప్రాధాన్యాన్ని తన వృద్ధి చోదకంగా భారత్ మార్చుకోగలదన్న ఆశాభావం వ్యక్తం చేసింది. "రానున్న జీ20 సదస్సుపై అంతర్జాతీయ సమాజం దృష్టి కేంద్రీకృతమైన సమయంలో, న్యూఢిల్లీ ప్రపంచానికి ఏం చెప్పాలనుకుంటోంది?"అని ప్రశ్నించింది. పేరును మార్చడం అన్నది వలసపాలన ఛాయలను తుడిచిపెట్టడంగా పేర్కొంది. "1991 తర్వాత ఆర్థిక సంస్కరణల పరంగా మోదీ సర్కారు అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వాలలో ఒకటి. దురదృష్టవశాత్తూ ఇండియా వాణిజ్య పరంగా రక్షణాత్మక ధోరణికి మళ్లుతోంది. దేశం పేరును మార్చడం కంటే కూడా ఇవన్నీ ఎంతో ముఖ్యమైనవి" అని గ్లోబల్ టైమ్స్ కథనం తెలిపింది. భారత్ తన ఆర్థిక వ్యవస్థను సంస్కరించే విషయమై, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, విదేశీ ఇన్వెస్టర్లకు పారదర్శకమైన వ్యాపార వాతావరణం కల్పించడం కోసం జీ20 నాయకత్వాన్ని ఉపయోగించుకోవాలని సూచించింది.

## ఘనంగా జననేత జన్మదినం





**రాయదుర్గం సెప్టెంబర్ 7 (జనసూర్యశ్రీ) :** కుల మత రాజకీయాల కతీతంగా అన్ని సామాజిక వర్గాల మదిలో స్థానం సాధించిన జననేత రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుడు నాయకుల బండి క్రిష్టప్ప జన్మదినం ఘనంగా జరుపుకున్నారు. గురువారం ఆయన తన 59వ జన్మదినం ను తన సతీమణి సరస్వతి ఇతర కుటుంబ సభ్యులు, తన ఆత్మీయుల మధ్య వేడుకలు జరుపుకున్నారు.ఎంపి తలారి రంగయ్య బండి కిష్టప్పకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా వాల్మీకి సంక్షేమ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి.సిద్ధప్ప, ఉపాధ్యక్షులు మనకన్న, పై తోట సంజీవ, ఆ సమితి సభ్యులు, మిత్రులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు ఆయనకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కళ్యాణదుర్గం లారీ మచ్చన్న కుమారుడు తిప్పేస్వామి ప్రత్యేకంగా పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి కార్యదర్శి మాట్లాడుతూ పేదల పెన్నిధి అన్ని సామాజిక వర్గాల వారికి అవసరాలు కనుగుణంగా చేయూతనిస్తూ నేనున్నానంటూ ధైర్యం చెప్పే అందరి ఆత్మీయుడు జన్మదినం జరుపుకోవడం సంతోషకరమని ఆయన కొనియాడారు. ఈ వేడుకల్లో వాల్మీకి యూత్ బండి హరీష్, బండి నరేంద్ర, ఆ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయ వెంకటేశులు, కమలాక్షుడు, బోయపాటి ప్రకాష్, రాయుడు, సభ్యులు పై తోట ముత్తప్ప, బయట పేట తిప్పేస్వామి, తిప్పేస్వామి, ఆంజనేయులు, రవి, తిప్పే స్వామి, హనుమంత రాయుడు, గోవిందు, తిప్పే రుద్ర, ఉడేగోళం మారెన్న, మిత్రులు, శ్రేయోభిలాషులు న్యాయవాదులు సూర్య జాన్సన్, రఘు నాయక్, హనుమాన్ జి రావు, ఎం.వి. ఐ. ఏజెంట్ తిప్పేస్వామినాయక్, పైగిరి హమాలి యూనియన్ అధ్యక్షులు కురబ గురుమాల్ శ్రీనివాసులు, కంసాలి విజ్జి, పురుషోత్తం, గొల్ల గోపాల్, వడ్డే వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డు ఉచిత అప్‌డేట్ గడువు పొడిగింపు




ఆధార్ కార్డులో తప్పులు ఉంటే ఉచితంగా అప్ డేట్ చేసుకోవడానికి యూఐడీఏఐ గడువును పొడిగించింది. ఇందుకు సంబంధించి డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌డేట్ చేసుకోవడానికి సెప్టెంబర్ 14వ తేదీతో గడువు ముగియనుంది. అయితే దీనిని మరో మూడు నెలలు పొడిగించింది. అంటే డిసెంబర్ 14వ తేదీ వరకు గడువు ఉంటుంది. సాధ్యమైనంత ఎక్కువమంది ఆధార్ కార్డులో తమ డాక్యుమెంట్స్ అప్ డేట్ చేసుకునేలా ప్రోత్సహించేందుకు సెప్టెంబర్ 14 వరకు ఉన్న గడువును పొడిగించామని యూఐడీఏఐ ఓ ప్రకటన విడుదల చేసింది. మై ఆధార్ పోర్టల్ ద్వారా ఉచితంగా ఆధార్ డాక్యుమెంట్లు అప్ లోడ్ చేసుకోవచ్చు.

## సనాతన ధర్మం అంశంపై
## చర్చలకు ఎవరు రమ్మన్నా వస్తా'

**చెన్నై:** తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పటికే దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. అత్యధికులు స్టాలిన్ మాటలను వ్యతిరేకిస్తుంటే కొందరు మాత్రమే సమర్థిస్తున్నారు. తాజాగా డీఎంకే మరో మంత్రి ఏ రాజా.. ఉదయనిధి చేసిన వ్యాఖ్యలను వెనకేసుకొచ్చారు. గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో ఏ రాజా మాట్లాడుతూ ఉదయనిధి స్టాలిన్ సున్నిత మనస్కులు కాబట్టి సున్నితంగా స్పందించారు. సనాతన ధర్మాన్ని మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులతో పోల్చారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులకు సమాజంలో ఎలాంటి బెరుకు ఉండదని సనాతన ధర్మాన్ని సమాజాన్ని భయపెట్టే హెచ్ఐవి, కుష్టు వంటి వ్యాధులతో పోల్చాలని అన్నారు. సనాతన ధర్మం, విశ్వకర్మ యోజన రెండు వేర్వేరు కాదని రెండూ ఒక్కటేనని అన్నారు. ఈ అంశంపై డిబేట్ పెడితే చర్చలకు పెరియార్, అంబేద్కర్ పుస్తకాలను వెంటబెట్టుకుని ఢిల్లీ వస్తానని అన్నారు. నాపై రివార్డులు కూడా ప్రకటించనీ నేనైతే భయపడేది లేదని అన్నారు. ఒకవేళ ప్రధాన మంత్రి చర్చలకు రమ్మన్నా వెళతాను.. అనుమతిస్తే కేంద్ర కేబినెట్ మంత్రులతో కూడా దీనిపై చర్చకు సిద్ధమని సనాతన ధర్మం అంటే ఏమిటో చెబుతానని అన్నారు.

## చంద్రుడిపై ఎకరం స్థలం రూ.10 వేలు...

ఇటీవల భారత్ చేపట్టిన చంద్రయాన్-3 విజయవంతం అయిన నేపథ్యంలో జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు చంద్రుడిపైకి తమ స్పేస్ క్రాఫ్టులను పంపాలని నిర్ణయించాయి. త్వరలోనే చంద్రుడిపై ల్యాండర్లు, రోవర్ల ట్రాఫిక్ అధికమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఆ సంగతి అలా ఉంచితే, ఓ భర్త తన భార్యకు చంద్రుడిపై ఎకరం స్థలాన్ని కానుకగా ఇవ్వడం ఆసక్తిగొలుపుతోంది. లూనా సొసైటీ ఇంటర్నేషనల్ అనే సంస్థ చంద్రుడిపై స్థలం అమ్మకాలు సాగిస్తోంది. పశ్చిమ బెంగాల్ లోని ఝర్ గ్రామ్ జిల్లాకు చెందిన సంజయ్ మహతో, అనుమిక దంపతులు. వాళ్లది ప్రేమ వివాహం. చందమామను అందిస్తానని పెళ్లికి ముందు సంజయ్ మహతో... అనుమికకు హామీ ఇచ్చాడట. తన భార్య పుట్టినరోజు రావడంతో లూనా సొసైటీ ఇంటర్నేషనల్ సంస్థ ద్వారా అతడు ఎకరం స్థలాన్ని రూ.10 వేలకు కొని, ఆ సర్టిఫికెట్ ను భార్యకు కానుకగా ఇచ్చాడు. భార్య అనుమిక కళ్లలో ఆనందం చూసి సంజయ్ మహతో ముగ్ధుడయ్యాడు. కాగా, చంద్రుడిపై ప్లాట్ కొనుగోలుకు ఏడాది పట్టిందట. చంద్రుడిపై స్థలం ఎవరికీ చెందినది కాకపోవడంతో, అక్కడ ప్రైవేటు ఓనర్ షిప్ సాధ్యం కాదు. అయితే, కొన్ని సంస్థలు చంద్రుడిపై స్థలాన్ని విక్రయిస్తూ, వినియోగదార్లకు ఆ స్థలం తాలూకు సర్టిఫికెట్లను అందిస్తున్నాయి. ఇది చెల్లుబాటు అవుతుందా, లేదా అని

# ఉపాధ్యాయుల రాజకీయ అభిప్రాయాలు!

ఉపాధ్యాయులు తమ రాజకీయ అభిప్రాయాలను విద్యార్థులతో పంచుకోవచ్చునా? కూడదా? ఎవరికి ఓటు వేయాలో, ఎవరికి వేయకూడదో ఒక టీచర్ తన విద్యార్థులకు చెప్పవచ్చునా? ప్రొఫెసర్ సబ్యసాచి దాస్‌ను అశోక విశ్వవిద్యాలయం నుంచి, కరణ్ సంగ్వాన్‌ను అన్ అకాడమీ నుంచి తొలగించడంతో ఈ చర్చ మరోసారి మొదలయ్యింది. ఒక టీచరు తన వ్యక్తిగత అభిప్రాయాలను ముఖ్యంగా రాజకీయ అభిప్రాయాలను వ్యక్తం చేయవచ్చునా? ఆ వ్యక్తిగత లేదా రాజకీయ అభిప్రాయాలకు వారి పాండిత్యానికి సంబంధం లేదా? ఉపాధ్యాయులకున్న అభిప్రాయాల వల్ల వారిపై దాడులు జరుగుతున్న దేశంలో, వారిని అరెస్టు చేస్తున్న సమయంలో ఈ ప్రశ్న తలెత్తుతున్నది. ఒకవంక గురుపూజోత్సవం పేరిట గురువులకు దండలు వేస్తూ మరోవంక వారి అభిప్రాయాలకు అరదండాలు తగిలిస్తున్న దశలో ఈచర్చలు వస్తున్నాయి. భారతీయ జనతా పార్టీని విమర్శించే తన పరిశోధనా పత్రంలోని కొన్ని విషయాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకోవడంతో అశోకా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ సబ్యసాచి దాస్ ఆగస్టు ప్రథమార్థంలో రాజీనామా చేయవలసి వచ్చింది. విశ్వవిద్యాలయం, ఈ ప్రొఫెసర్‌ను బహిరంగంగా ఖండించడమే కాకుండా, తమ అధ్యాపకులు సోషల్ మీడియాలో క్రియాశీలంగా వుండటం తమ కిష్టం లేదని ప్రకటించింది. అయితే బోధన, పరిశోధనల్లో తమ ఎంపికల గురించి ఉపాధ్యాయులపై ఎలాంటి ఒత్తిడి ఉండదని పేర్కొంది. మీడియాలో ప్రచురితమైన తన అభిప్రాయాలపై ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేయడంతో ప్రముఖ విద్యావేత్త, రచయిత ప్రతాప్ భాను మెహతా 2021లో ఇదే యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పదవికి రాజీనామా చేశారు. మెహతా పాండిత్యంపట్ల తమకు చాలా గౌరవం ఉన్నప్పటికీ ఆయన రాజకీయ అభిప్రాయాలు విశ్వవిద్యాలయం పని తీరును దెబ్బ తీసే అవకాశం ఉందని విశ్వవిద్యాలయం తెలిపింది. ఇటీవల, ఆన్‌లైన్ ఎడ్యుకేషనల్ ప్లాట్‌ఫామ్ అన్ అకాడమీలో లా ఎడ్యుకేటర్‌గా పని చేస్తున్న కరణ్ సంగ్వాన్‌బీ ఇన్‌స్టిట్యూట్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ అతనిని సంస్థ తొలగించింది. భారత శిక్షాస్మృతి, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌ల గురించి పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లులపై సంగ్వాన్ ఒక క్లాసులో మాట్లాడుతూ -చదువుకున్న నాయకులకు ఓటు వేయాలని విద్యార్థులను కోరారు. పర్యవసానాల గురించి ఆలోచించి, నిర్ణయాలు సవ్యంగా తీసుకునే నాయకులనే ఎన్నుకోవాలని ఆయన అన్నారు. దీని కోసం ఆయనను తొలిగించారు. ఈ సంఘటన రెండు ప్రశ్నల చుట్టూ చర్చకు దారి తీసింది. విద్యావంతులకే ఓటు వేయాలని సూచించడం సబబేనా? వివేకానికి, అక్షరాస్యతకు ప్రత్యక్ష సంబంధం లేదని మనకు తెలుసు. డిగ్రీ లేనివాడు చదువుకోలేదనడం పొరపాటే. వివేకవంతమైన, హేతుబద్ధమైన నిర్ణయాలు తీసుకోగలిగినవాడే నాయకుడు కావాలి. స్వాతంత్ర్యానంతరం తమిళనాడు ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కుమారస్వామి కామరాజ్ కు ఎలాంటి నియమిత విద్య లేదు. కానీ ఆయన సమర్థవంతమైన, విజయవంతమైన ముఖ్యమంత్రిగా గుర్తింపు పొందారు. ఆయన తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రంలో బడికి వెళ్లే పిల్లల సంఖ్య 7% నుంచి 37 శాతానికి పెరిగింది. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని మొట్టమొదటగా ఆయనే ప్రారంభించారు. జవహర్ లాల్ నెహ్రూ ఒకసారి తన ఇతర సమకాలీకుల మాదిరిగా కామరాజ్ ఇంగ్లీష్ మాట్లాడకపోవచ్చునని, అయినప్పటికీ తమిళనాడుకు అత్యంత సమర్థవంతమైన పాలనను అందించారని వ్యాఖ్యానించారు. కామరాజ్ ను విద్యావంతుడు అంటారా లేదా? విద్య అంటే కేవలం అక్షరాస్యత ఆధారిత విద్య మాత్రమే కాదు. ఇలాంటి చర్చ ఒకటి వచ్చింది. రెండవ ముఖ్యమైన చర్చ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఓటు ఎలా వేయాలో చెప్పాలా అనే దాని గురించి. ఉపాధ్యాయులు తమ రాజకీయ అభిప్రాయాలను వ్యక్తం చేయాలా వద్దా? అధ్యాపకులు తమ వ్యక్తిగత అభిప్రాయాలను విద్యార్థులకు వెల్లడించకూడదని అశోక విశ్వవిద్యాలయం లేదా అన్‌అకాడమీ చెబుతోంది. నాణ్యమైన విద్యను అందించడమే వారి పని అంటోంది. పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులు సులభంగా ఆకట్టుకుని వారిని ప్రభావితం చేయగలరని అనేక మంది నమ్ముతారు. ఉపాధ్యాయుడు తన అభిప్రాయాన్ని విద్యార్థిపై రుద్దకూడదు అనేది సాధారణంగా ఉన్న అభిప్రాయం. కానీ దీన్ని భిన్నంగా చూడండి. ఉపాధ్యాయుడు ఒక అభిప్రాయాన్ని ఒక విద్యార్థి ముందు వ్యక్తం చేసినప్పుడు, చర్చించినప్పుడు విద్యార్థి ఒక విధమైన సమానత్వ భావనను పొందుతాడు. ఉపాధ్యాయుడు- విద్యార్థి ఇద్దరూ తమ అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి సమాన అవకాశాన్ని కలిగి ఉండటం కూడా అవసరం. విద్యార్థి ఉపాధ్యాయుడి ముందు మౌనంగా ఉండే అవకాశం ఉంది, కానీ ఉపాధ్యాయుడితో విద్యార్థి తన అసమ్మతిని వ్యక్తం చేసేంత ఆత్మవిశ్వాసం కల్పిస్తే, ఉపాధ్యాయుడు చొరవతో తరగతి గదిలో అటువంటి వాతావరణాన్ని సృష్టించినట్లయితే అది ఆరోగ్యకరమైన చర్చను కూడా ప్రారంభిస్తుంది. భిన్నాభిప్రాయాలను ఎలా ఎదుర్కోవాలి, భిన్నాభిప్రాయాలతో ఎలా వ్యవహరించాలి అనేది కూడా మనం నేర్చుకునే లేదా బోధించే విషయం.ఒక ఉపాధ్యాయుడు తన రాజకీయ అభిప్రాయాన్ని వ్యక్తపరిస్తే, అది విద్యార్థులను అనుచిత రీతిలో ప్రభావితం చేయడానికి ప్రయత్నించినట్లవుతుందా? పాఠశాలలు, కళాశాలల్లో భిన్న రాజకీయ భావాలు కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు. విద్యార్థులు ఈ విభిన్న అభిప్రాయాలను పోల్చి, వారి స్వంత అభిప్రాయాలను ఏర్పరుచుకుంటారు. క్రమశిక్షణ, తరగతి పట్ల ఆయనకున్న శ్రద్ధ కారణంగా ఒక మంచి ఉపాధ్యాయుడి అభిప్రాయానికి ఇతరులకన్నా ఎక్కువ విలువ ఉంటుందనేది కొంతవరకు నిజం. కానీ విద్యార్థులను ప్రభావితం చేయడం అంతసులభం కాదు. తరగతి గదిలో నిష్పాక్షికంగా బోధించాలనేది భారత దేశలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉపాధ్యాయులలో చర్చనీయాంశంగా ఉంది. ఉదాహరణకు అమెరికాలో బైబిల్ చెప్పిన దానికి భిన్నంగా బోధించడం ఒక ఉపాధ్యాయుడికి కష్టతరమైనది మరి సైన్స్ తరగతిలో భూమి సృష్టి లేదా పరిణామ సిద్ధాంతంపై చర్చ సందర్భంగా ఉపాధ్యాయుని నిష్పాక్షికత ఎలా వుంటుంది? దాని అర్థం ఏమిటి? ఒక ఉపాధ్యాయుడు తన అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా వ్యక్తం చేసినప్పుడే ఆయన రాజకీయ భావజాలం విద్యార్థులకు తెలుస్తుందనేది కూడా ఒక అపోహనే. ఉపాధ్యాయులు బోధించే తీరును బట్టి వారి వైఖరులను విద్యార్థులు ఊహించుకోగలరు. రచయితల ఎంపిక, గ్రంథాలు, సిలబస్ వగైరా విద్యా వ్యవస్థ తీరుని నిర్ణయిస్తాయి. కానీ విద్యార్థుల అభిప్రాయాల రూప కల్పనలో ఉపాధ్యాయునికి లేదా ఒక విద్యాసంస్థకు అనవసరమైన ప్రాధాన్యత ఇస్తున్నాము. ఉపాధ్యాయులు సిలబస్‌కు భిన్నంగా బోధించలేరు. విద్యార్థులు- వారి కుటుంబం, స్నేహితులు, విస్తృత సమాజం బహుళ ప్రభావ రంగాలలో జీవిస్తున్నారనే విషయాన్ని మనం మరచిపోతాము. ఉపాధ్యాయులు సర్వం కాదు. విద్యార్థి చుట్టూ వున్న ఈ విశ్వంలో వారు ఒక భాగం మాత్రమే. అయితే ఒక మంచి ఉపాధ్యాయుడి అభిప్రాయానికి ఇతరులకన్నా ఎక్కువ విలువ ఉంటుందనేది కొంత వరకు మాత్రమే నిజం. ఈ సమస్య తల్లిదండ్రులకు, సమాజానికి ఉన్నంతగా విద్యార్థుల్లో లేదని ఉపాధ్యాయులు చెబుతున్నారు. బిడ్డ దారితప్పి పోతుందేమోనని తల్లిదండ్రులు ఎక్కువగా భయపడుతున్నారు. విద్యాసంస్థ లేదా ఉపాధ్యాయుడు కూడా తల్లిదండ్రుల, సామాజిక ఆమోదం పొందిన అభిప్రాయాలను, వారి పక్షపాతాలను ధ్రువీకరించాలని కోరుకుంటున్నారు. పిల్లలలో ప్రశ్నించే తత్వాన్ని ప్రోత్సహించే బోధనను కూడా చాలా మంది వ్యతిరేకిస్తున్నారు. విద్యార్థులను విధేయులుగా మార్చాలనే వారు అభిలషిస్తున్నారు. పిల్లలకు స్వంత ఆలోచన కలిగేలా ఏదీ చేయకూడదు లేదా చెప్పకూడదు అనుకుంటున్నారు. ఉదాహరణకు రామ కథను తీసుకుందాం. భారత దేశంలో విస్తృతంగా వినిపించే రామ కథలో, వివిధ కవులు సృష్టించిన రాముడి విభిన్న రూపాలు, ఆలోచనల గురించి పిల్లలతో మాట్లాడాలా? వద్దా? ప్రచారంలో వున్న దానికి భిన్నంగా వున్న వెర్షన్లను గురించి చెప్పాలా? వద్దా? వివిధ వెర్షన్ల గురించి టీచర్ తన స్వంత అభిప్రాయాన్ని వారికి చెప్ప కూడదా? ఒక పద్యాన్ని బోధించేటప్పుడు, దాని గురించి వివిధ విమర్శకుల అభిప్రాయాలను విద్యార్థులకు తెలియజేయడం అవసరం కాదా? కొన్నిసార్లు విద్యార్థులు పద్యం గురించి మీరేమనుకుంటున్నారో తెలుసుకోవాలనుకోవచ్చు. కవిత పై మీ స్వంత అభిప్రాయాన్ని లేదా మూల్యాంకనాన్ని వారితో పంచుకోకపోవడం సబబేనా? మీరు మీ అభిప్రాయాన్ని పంచుకున్నప్పుడు, విద్యార్థులు దానిని వారి పద్ధతిలో మూల్యాంకనం చేయవచ్చు.

# ఉద్యోగాలపై కృత్రిమ మేధ ప్రభావం




నూతన సాంకేతిక పరిజ్ఞాన వ్యాప్తి ప్రపంచవ్యాపితంగా ఉద్యోగాలు ఊడిపోతాయనే ఆందోళనను పెంచింది. అభివృద్ధి చెందిన దేశాలు...ఒకే తరహాలో చేసే మధ్యంతర పనులన్నిటికీ కృత్రిమ మేధస్సు (ఎ.ఐ) సహాయంతో తెలివిగా ఆలోచించగల యంత్రాలను నింపేస్తున్నాయి. ఇంటర్‌నెట్ (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్-ఐ.ఓ.టి) కూడా ఇందుకు కారణమవుతున్నది. ఎ.ఐ, ఐ.ఓ.టి, బిగ్ డేటా, బ్లాక్ చైన్, 5జి, 3డి ముద్రణ, రోబోటిక్స్, డ్రోన్లు, జన్యు ఎడిటింగ్, నానో టెక్నాలజీ, సౌర పరిజ్ఞానం వంటి వాటితో నూతన విప్లవం వచ్చేస్తున్నది. ఆయా దేశాల సాంకేతిక పునాది, అన్వయించుకునే సామర్థ్యంపై ఆధారపడి వివిధ దేశాలలో ఇవి వివిధ దశల్లో వున్నాయి. సాంకేతిక ప్రక్రియలు ప్రకృతి క్రమాన్ని విచ్ఛిన్నం చేస్తాయి. సాధారణంగా ఉన్న ఉత్పత్తి క్రమాన్ని తీవ్రంగా మార్పుకు లోను చేస్తాయి. తద్వారా ధరలనూ ప్రభావితం చేస్తాయి. సాంకేతిక పరిజ్ఞానం మానవ శ్రమను తగ్గించి వేయడం ద్వారా శ్రామికులకు పని లేకుండా చేయడానికి సహజంగా ఉపయోగిస్తుంటారు. అయితే అదే సమయంలో అందుకోసం కొత్త యంత్రాలను, విడి భాగాలనూ తయారు చేయాలి. మానవులు ఆ నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి. కనుక సాంకేతిక పరిజ్ఞానంపై కీలక ప్రశ్న ఒక్కటే. నికరంగా ఉపాధిపై ఎలాంటి ప్రభావం పడుతుంది? కొత్త తరం సాంకేతికత గనక సాధారణ ప్రయోజనం గలదే అయితే (ఉత్పత్తి వివిధ దశలపై ప్రభావం చూపేదే అయితే) దాని ప్రభావం మరింత విచ్ఛిన్నకరమవుతుంది. ఆ ప్రభావం పెరుగుతూ పోతుంది. నేటి సమాజంలో కొద్ది మంది సూపర్ ధనవంతులు మినహా ప్రతివారూ తమ శ్రమశక్తిని అమ్ముకోవడంపైనే ఆధారపడి బతికే వారు అయినప్పుడు ఈ ప్రభావం మరింత భయానకంగా తయారవుతుంది. వారు నిపుణత గలవారైనా కాకపోయినా ఉద్యోగాలు పోతాయనేది ఒకే విధంగా భయపెడుతుంది. మానవ శ్రమను తగ్గించడమంటే అది నిరుద్యోగానికి పర్యాయపదంగా మారుతుంది. జనాభాలో పెద్ద భాగానికి ఆదాయం లేకుండా పోతుంది. పనిలో ఉన్నవారికి కూడా తమ నిపుణతలు కొత్తగా మార్చుకోవలసి వస్తుంది. ఆ విధంగా వారు అవసరం లేని సజ్జుగా మార్చివేస్తుంది. మానవులకూ వారు సృష్టించిన వాటికీ (నిర్జీవ సజీవ శ్రమల) మధ్య ఘర్షణ మరోసారి ప్రజ్వరిల్లుతుంది. నూతన సాంకేతిక పరిజ్ఞానం వెల్లువలా వచ్చేస్తున్న నేటి నేపథ్యంలో ఇది మరోసారి విజృంభిస్తున్నది.

శ్రామిక శక్తితో పోలిస్తే ఉత్పాదకత నిరంతరాయంగానూ వేగంగానూ పెరగడం పెట్టుబడిదారీ వ్యవస్థలో స్వత:సిద్ధమైన ధోరణి. మరో విధంగా చెప్పాలంటే నిరుద్యోగం పెంచడం దాని లక్షణం. పనులు కోల్పోయిన ఈ నిరుద్యోగులే వేతనాలు పెరగకుండా ఒక రిజర్వు ఆర్మీగా అందుబాటులో వుంటారు. శ్రామిక ప్రక్రియకు అడ్డుకట్ట వేసే ఒక క్రమశిక్షణా శక్తిగా నిరుద్యోగం పనిచేస్తుంది. అయితే పరిశోధన, సాంకేతికత ద్వారా ఉత్పాదకత పెరుగుదల ఏ మేరకు వాస్తవ రూపం దాలుస్తుందనేది పెట్టుబడిదారీ విధానంలో ఎప్పుడూ ఒక క్రమపద్ధతిలో వుండదు. వాస్తవానికి అదొక ఆకస్మికమైనదిగా ఉన్నఫళాన జరిగిపోతుంటుంది. ప్రతి పెట్టుబడిదారుడూ కొత్త యంత్రాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టాలని చూస్తుంటాడు. ఆ నిర్ణీత పారిశ్రామిక రంగంలో సగటు లాభం రేటు కన్నా అధికంగా ప్రీమియం గడించాలనేదే తన ఆలోచనగా వుంటుంది. అదే ససాంకేతిక కౌలు. క్రమంగా ఈ నూతన సాంకేతిక పరిజ్ఞానం సగటు స్థాయికి చేరేసరికి ఉత్పత్తిదారునికి వస్తున్న అదనపు ప్రయోజనం వినిమయదారునికి బదలాయించబడుతుంది. దిగువ విభాగాల్లో సగటు రేటు తగ్గుతుంది. ఇది మళ్లీ ఒక కొత్త రకం అన్వేషణకు కారణం అవుతుంది.

అయితే సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఉత్పాదకతలో పెరుగుదల ప్రతిసారీ నిరుద్యోగం పెరుగుదలకు దారితీస్తుందని చెప్పడానికి లేదు. కొన్ని కొత్త యంత్రాలు ఉన్న కార్మికుల తొలగింపునకు కారణం కావచ్చు. కానీ యంత్రాల ఉత్పత్తి, వాటి విడిభాగాలు మౌలిక వసతుల తయారీ, వాటి రవాణా వ్యవస్థ నూతన అవకాశాలు కూడా కల్పించవచ్చు. కనుక యంత్రాల వినియోగం వల్ల కలిగే మొత్తం ఫలితం ఎలా వుంటుందనేది ఒక రంగంలో ఉత్పాదకత పెరుగుదల, దాని గొలుసుకట్టు ప్రభావాలు కొత్త సరుకులు, సర్వీసుల కోసం అది సృష్టించే గిరాకీపై ఆధారపడి వుంటుంది. ఉత్పాదకత పెరిగే కొద్దీ అన్ని స్థాయిల్లోనూ ఉత్పత్తిపై ప్రభావం పడి ధరలు తగ్గుతాయనీ నిజమైన ఆదాయాలు పెరుగుతాయనీ మామూలుగా అనుకుంటుంటారు. ఆ కారణంగా ప్రజలు ఆ వస్తువులే మరిన్ని కావాలని కోరుకుంటారనీ లేదా కొత్త తరహాలో వస్తున్న సరుకుల కోసం ఇష్టపడతారనీ వీటన్నిటివల్ల ఉద్యోగాలు పెరుగుతాయనీ అనుకుంటారు. అయితే ఈ వాదనలో కీలకమైన కొన్ని లింకులుంటాయి. నూతన సాంకేతిక పరిజ్ఞానం తగినంత స్థాయిలో అందుబాటులోకి రావాలి. దీనివల్ల కలిగే ఉత్పాదకత పెంపు నూతన సరుకుల కోసం గిరాకీ పెంచేదై వుండాలి. తద్వారా కొత్త పెట్టుబడుల రాకకు దారితీయాలి. అందువల్ల అర్థం చేసుకోవలసిందేమంటే సాంకేతిక అభివృద్ధి ఉత్పాదకత పెరుగుదలకు దారితీసినప్పటికీ ఆ ప్రయోజనాలు కొంతమందికే లాభాలుగా ఆగిపోయేట్టయితే అప్పుడు పరిస్థితి వేరుగా వుంటుంది. అదనపు వేతనాలు జీతాల రూపంలో పంపిణీ కాకపోతే మరిన్ని సరుకులు, కొత్త సరుకుల కోసం గిరాకీ పెరగకపోవచ్చు. ఈ కొత్త యంత్రాల వల్ల ఉనికి కోల్పోయిన శ్రామిక శక్తిని ఇముడ్చుకోగలిగిన స్థాయిలో గిరాకీ పెరగకపోతే ప్రయోజనం వుండదు. శ్రమ ఉత్పాదకతకూ నిజమైన వేతనాల పెరుగుదలకు మధ్యన అంతరం పెరిగేట్టయితే అప్పుడు కొత్తగా పెరిగే విలువలో వేతనాల వాటా పడిపోవడానికి కారణమవుతుంది. ఈ రోజున ప్రపంచంలో జరుగుతున్నదదే. దీనివల్ల గిరాకీ పెరుగుదల అవకాశం, తద్వారా ఉద్యోగాలు తగ్గిపోతాయి.

ఈ కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఏ విభాగాల్లో ఉపయోగించబడుతున్నదన్నే దానిపై కూడా ఆ ప్రభావం ఆధారపడి వుంటుంది. ఉత్పాదకత పెరుగుదల, తత్ఫలితంగా ధరల తగ్గుదల అనేది ఎల్లప్పుడూ గిరాకీలో అంతే పెరుగుదలకు దారితీయకపోవచ్చు. ఉదాహరణకు ఆహార విభాగంలో ఉత్పాదకత పెరిగి ధరలు పడిపోతే అదే నిష్పత్తిలో ఆహారానికి గిరాకీ పెరగదు. ఇతర వస్తువుల విషయం వేరే వుంటుంది. అలాగే జనాభాలో పెద్ద సంఖ్య పేదలు వుంటే ధరలు పడిపోయినా అది తప్పక గిరాకీ పెరుగుదలకు కారణం కాజాలదు. అదే విధంగా ఏ సరుకుల విషయంలోనైతే కావలసినంత అందుబాటు వుండి దాదాపు ఇక చాలనే స్థితి వచ్చిందో ఆ రంగాలలో కూడా ధరల తగ్గుదల ప్రభావం వుండదు. అందువల్ల సాంకేతికత అభివృద్ధి గిరాకీని తద్వారా ఉద్యోగావకాశాలను ఏ మేరకు పెంచుతుందనేది వినియోగం, ప్రభావం అనే అంశాల పొందికపై ఆధారపడి వుంటుంది. శ్రామికుల వినియోగం, ఖర్చు ఎక్కువగా వుండేచోట వారి అవసరం తగ్గించే సాంకేతికత ఎక్కువ ప్రయోజనకరం. సాధారణంగా వేతనాలు ఎక్కువగా వుండే విభాగాలలో కూడా ఇది లాభదాయకం. ఎందుకంటే దానివల్ల ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. కానీ ఇప్పటికే వేతనాల ఖర్చులు తక్కువగా వుండే చోట సాంకేతికతతో వ్యయం తగ్గుదల ఎప్పుడూ జరగకపోవచ్చు. కాకుంటే శ్రామికులను నియంత్రణలో వుంచుకోవడానికి మాత్రం ఉపయోగపడొచ్చు. అసలు ఉత్పత్తిదారులు కూడా ఏదో శాస్త్రీయంగా సమర్థవంతమైందనే ఒకే కారణంతో నూతన సాంకేతికతను తెచ్చిపెట్టుకోరు. పాత సాంకేతికతను మార్చి కొత్తది స్థాపించుకోవడానికి పెట్టే ఖర్చుపై వచ్చే ఆదాయం (కౌలు) చాలా చాలా ఎక్కువగా వుండేట్టయితేనే వారు కొత్త సాంకేతికతకు సిద్ధపడతారు. కనుక నూతన సాంకేతికత ఎంత వేగంగా వ్యాప్తి చెందుతుందనే దాన్నిబట్టి ఉద్యోగాలపై ప్రభావం ఆధారపడి వుంటుంది.

# అజరామరాలు ఉషశ్రీ వ్యాఖ్యానాలు

తెలుగు వారికి పరిచయం అక్కర్లేని పేరు ఉషశ్రీ. తెలుగునాట ప్రఖ్యాతి గాంచిన రేడియో వ్యాఖ్యాతగా, సాహిత్య రచయితగా, తమ రామాయణ భారత ప్రవచనాల ద్వారా తెలుగుసీమలో ఉషశ్రీ అందరికీ సుపరిచితులు. అప్పట్లో ఆయన గొంతుని, మాట సరళిని గుర్తు పట్టలేని తెలుగు శ్రోతలు లేరంటే అది అతిశయోక్తి కానేకాదు. ధర్మ సందేహాలు అనే పదబంధం వినబడితే ఉషశ్రీ గుర్తుకు రాక మానరు. ఆకాశవాణి ద్వారా ఆ కార్యక్రమాన్ని అంతగా ప్రాచుర్యం గావించారు ఉషశ్రీ.పురాణ ప్రవచనంలోనే కాక ప్రత్యక్ష వ్యాఖ్యానాల లోనూ తెలుగు శ్రోతలపై చెరగని ముద్ర వేసిన 'గళగంధర్వుడు' ఉషశ్రీ. తెలుగు దేశంలో రేడియో స్వర్ణయుగ వైభవాన్ని శిఖరస్థాయికి చేర్చిన దిగ్గంతులలో అగ్ర తాంబూలం ఆయనదే అనడం అతిశయోక్తికాదు. ఉషశ్రీ (మార్చి 16, 1928 - సెప్టెంబరు 7, 1990) అసలు పేరు పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు. ఈయన పశ్చిమ గోదావరి జిల్లా కాకరపర్రు అగ్రహారంలో 1928 (ప్రభవ తెలుగు సంవత్సరం) సంవత్సరం మార్చి 16 (ఫాల్గుణ బహుళ త్రయోదశి) న జన్మించారు. తండ్రి ఆయుర్వేద వైద్యులు పురాణపండ రామూర్తి, తల్లి కాశీ అన్నపూర్ణ. వారికి నలుగురు సంతానం. డాక్టర్ గాయత్రి, పద్మావతి, వైజయంతి, కళ్యాణి. జాతీయోద్యమ సమయంలో కాకినాడలో కాంగ్రెస్ పార్టీకి ప్రతినిధిగా పని చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో అనేక వేదికల ద్వారా రామాయణం, మహాభారతం మహాభాగవతం ప్రవచనం చేశారు. ఆకాశవాణిలో పని చేస్తున్నప్పుడు భారత, రామాయణ, భాగవతాలను ప్రతి వారం సీరియల్‌గా చెపుతూ, అశేష తెలుగు శ్రోతలను ఉర్రూత లూగించారు. పురాణాలను పుక్కిట పట్టిన సాహితీ ద్రష్ట. రామాయణ భారతాలు పనికిమాలిన గ్రంథాలు అని నిరసించే హేతు వాదులనూ, అవి పరమ పవిత్రమయిన మత గ్రంథాలు అని గుడ్డిగా ఆరాధించే చాందసులను ఇద్దరినీ సమానంగా నిందించి, ఈ రామాయణ భారతాలు మానవజాతి సర్వకాలాల లోనూ సుఖశాంతులతో మనుగడ సాధించడానికి అవసరమయిన విశేషాలను అందించే గ్రంథాలు మాత్రమే అనీ, అందుచేతనే ఇవి ఇన్నివేల సంవత్సరాలు జీవించ గలిగాయనీ ఉషశ్రీ స్పష్టం చేశారు. రేడియోలో ఉషశ్రీగా పేరొందక ముందు కవిత్వం, గేయాలు, యక్షగానాలు, ఎన్నో కథలు, నవలికలు రాసారు. ఎమెస్కో వారు కూడా ఎన్నో ప్రచురించారు. రేడియోలో వార్తలు కూడా చెప్పేవారు. రేడియో నాటకాలు రాసేవారు. రేడియో నాటకాల్లో పాల్గొనేవారు. 1973 లో రేడియోలో భారత ప్రవచనం ప్రారంభించాడు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. అప్పట్లో, దూరదర్శన్ లేదు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. ఆయన ఉచ్చారణ ఎంత గంభీరమో, రచనా శైలి కూడా అంతటి నారికేళపాకంగా ఉండేది.

శ్రోతలు రేడియోల ముందు నుండి కదలక ఉండేవారు. భగవద్గీతను, సుందరాకాండను పండిత పామరులను అలరించేలా, అందరికీ అర్థమయ్యేలా చేశారాయన. ధర్మసందేహాల కార్యక్రమం రేడియోలో వస్తూంటే పండిత పామరులనే బేధాల్లేకుండా రేడియోకి అతుక్కుని పోయేవారు. అయన కార్యక్రమం ప్రారంభం అయినంటే, రిక్షా కార్మికులు మొదలుకొని, రోడ్లపై నడిపేవారు కూడా ఆగి, రేడియో ఉన్న షాపు వద్ద విని వెళ్ళేవారు. రోడ్లపై జనసంచారం ఉండేది కాదు. నేటి క్రికెట్ మాచ్ కి మించిన ప్రజాదరణ పొందిన కార్యక్రమం అది. మొదట శనివారం నాడు పది నిమిషాల కార్యక్రమంగా మొదలై తరువాత శ్రోతల కోరికపై అరగంట, ఆ తర్వాత ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మార్చక తప్పలేదు. ఉషశ్రీ వాణి, ప్రత్యేకమైన బాణీ శ్రోతల్ని యెంతగా ఉర్రూత లూగించేవంటే వ్యాసపీఠం ప్రసారాల్ని నిలిపి వేసినప్పుడు రెడియో స్టేషన్ యెదుట ధర్నాలు కూడా జరిగేవి. ఉషశ్రీ స్వరానికి వున్న పాపులారిటీకి అది మచ్చు తునక. దీన్ని బట్టి ఆయన కార్యక్రమాలు శ్రోతలను ఎంతగా ప్రభావితం చేశాయో స్పష్టం అవుతున్నది. 1979 లో పి.వి.ఆర్.కె ప్రసాద్ తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ఉన్నపుడు ఉషశ్రీ చేత భాగవతం రాయించి పాతికవేల ప్రతులు ముద్రింప జేసి అతి తక్కువ ధరలో భక్తులకు అందించారు. అయితే ఆయన రెండున్నర రూపాయలకు విక్రయించే చర్యలు గైకొనగా, తర్వాత వచ్చిన అధికారులు తొమ్మిది రూపాయలకు పెంచారు. భారతం, రామాయణాలు కూడా పదివేల ప్రతులు ముద్రించి కృష్ణా పుష్కరాల సమయంలో విడుదల చేశారు. దైవభక్తి, దేవుడి మీద అచంచల విశ్వాసం, జాలి, దయ, కరుణ, సున్నితత్వం, సేవా దృక్పథం, ఆపదలో ఉన్నవారికి సాయం చేయడం ఆయన స్వభావం. ఆయన తనకు మాత్రమే తెల్సి ఇంకెవ్వరికీ చెప్పకుండా చేసిన సాయాలు, దానాలెన్నో.

## సన్మార్గ మార్గదర్శి కృష్ణ పరమాత్మ

“వసుదేవ సుతం దేవం కంసచాణూర మర్దనమ్/ దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్”... శ్రావణ కృష్ణ పక్ష అష్టమి “కృష్ణాష్టమి పర్వదినం. కృష్ణుని జన్మదినోత్సవ సందర్భ పర్వమగుటచే దీనిని “జన్మాష్టమి” అని, కృష్ణుడు బాల్యంలో గోకులమున పెరిగినం దున “గోకులాష్టమి”అని, “కృష్ణ జయంతి”, “శ్రీ జయంతి”అని ఈ పర్వదినానికి పేర్లు ఉన్నాయి. ఈనాడు జరిపే పూజా పునస్కా రాలను కృష్ణాష్టమి వ్రతం, కృష్ణ జయంతీ వ్రతం, కృష్ణ జన్మాష్టమి వ్రతము అని పిలుస్తారు. భక్తుల కోర్కెలు తీర్చే క్రమంలో భగవంతు డు రెండు రకాల విధానాలను అనుసరిస్తాడు. సర్వం తానే స్వయంగా నిర్వహించి, తనపై మనకున్న నమ్మకాన్ని పెంచు కోవడం మొదటి పద్ధతి. మన ప్రయత్నంలో రహస్యంగా సహకరించి, మనపై మనకు నమ్మకాన్ని పెంచి విజేతలుగా తీర్చిదిద్దడం రెండో పద్ధతి. ఇందులో మొదటి దాన్ని దైవికం అని, రెండోదాన్ని పౌరుషం అని శాస్త్రం నిర్వచించింది. పరమాత్మ ప్రతి అవతారంలో ఏదో ఒక మార్గాన్నే ఎంచుకున్నాడు. కానీ కృష్ణావతారంలో మాత్రం రెండు విధాలుగానూ మనకు ఆయన దర్శనమిస్తాడు. దుష్టశిక్షణ, శిష్ట రక్షణల్లో భాగవతంలోని కృష్ణుడు ఎవరి సహాయాన్నీ కోరలేదు. స్వయంగా తానే అవతార లక్ష్యం దిశగా సాగి పోయాడు. భారతం లోని కృష్ణుడు మాత్రం రెండో పద్ధతి అనుసరించాడు. చేసిందంతా తానే అయినా ఘనతను మాత్రం పూర్తిగా పాండవుల పరం చేశాడు. వారిని విజేతలుగా నిలబెట్టాడు. శ్రీకృష్ణ భగవానుడు ద్వాపర కలియుగ సంధికాలంలో శ్రీముఖ నామ సంవత్సరంలో శ్రావణ మాసంలో బహుళ పక్షంలో రోహిణి నక్షత్రంతో కూడిన అష్టమినాడు రెండు యామముల రాత్రి సమయాన కంసుని కారాగారంలో, దేవకికి 8వ గర్భంగా మేనమామ గండాన జన్మించాడు. కృష్ణాష్టమి ఒక గొప్ప పవిత్ర దినంగా పరిగణించ బడుతుంది.

ఉపవాస పూజా జాగరణల ముఖ్య దినాలలో ఒకటి. బాలింత రాళ్ళకు తినిపించే కాయం, నైవేద్యం పెట్టడం అనగానే తల్లులకు ప్రియమై, మాతృ హృదయాలలో మమతను పాంపొందించే పండుగ, కృష్ణుని బాల్యచేష్టలను జ్ఞప్తికి తెస్తుంది. పాపపుణ్యాల వాసనే లేని బ్రహ్మ స్వరూపపు బాలలలో ద్యోతకమయ్యే దివ్యత్వాన్ని తేట పరిచే పర్వం కృష్ణాష్టమి.

# నాణ్యమైన విద్యుత్తును అందించడమే మా లక్ష్యం





ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి.

**ధర్మవరం టౌన్ సెప్టెంబర్ 7 ( జన సూర్య శ్రీ).** నియోజకవర్గంలో నాణ్యమైన విద్యుత్తును అందించడమే మా లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పోతుల నాగేపల్లి జగనన్న కాలనీలో 2.5 కోట్లతో నూతనంగా నిర్మించిన 33/11 కె.వి సబ్స్టేషన్ ను లాంచనంగా ప్రారంభించారు. అనంతరం విద్యుత్ సబ్స్టేషన్ లోని నూతనంగా అమర్చిన పరికరాలను సప్లై ఛానల్ పరిశీలించి ప్రజలకు అందించే సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న కాలనీలో 6,700 కూ పైగా ఇళ్లను నిర్మించడం జరుగుతుందని వీరందరికీ విద్యుత్ సరఫరా లో ఇబ్బంది లేకుండా చేసేందుకే ఈ విద్యుత్ సబ్స్టేషన్ నిర్మించడం జరిగింది ఈ విద్యుత్ సబ్స్టేషన్ ద్వారా జగనన్న కాలనీయులకే కాకుండా రూరల్ పరిధిలోని పోతుల నాగేపల్లి, తుంపర్తి, మోటమర్ల, సీసీ కొత్తకోట, తదితర ప్రాంతాలలోని రైతాంగానికి నాణ్యమైన విద్యుత్తును అందిస్తామని తెలిపారు. గతంలో అయితే ఈ ప్రాంతాలకు ఎర్రగుంట విద్యుత్ సబ్స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరా అవుతుండడంతో లోడు ఎక్కువై, నాసిరకంగా విద్యుత్ సరఫరా కావడంతో రైతులు,ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ఈ సబ్ స్టేషన్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వర్షాలు సమృద్ధిగా కురుస్తుండడంతో ప్రజలు వ్యవసాయం పట్ల మక్కువ చూపుతున్నారు కొత్తగా మరిన్ని విద్యుత్ సబ్స్టేషన్లు , బత్తలపల్లి మండలం అప్పరా చెరువులో, ముదిగుబ్బ మండలం దొరిగల్లు ప్రాంతాలలో నూతనంగా నిర్మించేందుకు ప్రభుత్వం వేగవంతమైన చర్యలను చేపట్టిందన్నారు. తద్వారా రైతులకు లో వోల్టేజి సమస్య పూర్తిగా నివారించవచ్చు. ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్లు వేముల జయరామిరెడ్డి, శంషాద్ బేగం, విద్యుత్ ఎస్సీఈ. సురేంద్ర, ఈఈ. రమేష్, డి ఈ ఈ. కిరణ్ కుమార్, డి ఈఈ. కన్స్ట్రక్షన్ శ్రీకాంత్ రెడ్డి, రూరల్ ఏఈ జానకి రామయ్య డి వన్ డి2ఏఈలు కొండారెడ్డి, నాగభూషణ, కన్స్ట్రక్షన్ ఏఈ నజీరుద్దీన్ పట్టణ సచివాలయాల కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, పోతుల నాగేపల్లి, సిసి కొత్తకోట సర్పంచులు మౌనిక, పల్లి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భోగస్ సర్టిఫికెట్ విషయాలు నిగ్గు తెల్చాలి.



**అనంతగిరి (అల్లూరి జిల్లా) సెప్టెంబర్ 07 (జన సూర్య శ్రీ):-** భోగస్ సర్టిఫికెట్ల విషయాలు నీగ్గు తీర్చాలనిఆదివాసీ జేఏసీ మండల కమిటీ కన్వీనర్ డాక్టర్ రామకృష్ణ డిమాండ్ చేశారు ఆదివాసీ ప్రాంతంలో గతంలో నకిలీ కుల ధ్రువపత్రాలను తహసిల్దార్లు జారీ చేశారు వీటి పై సమగ్ర విచారణ జరపాలన్నారు. నకీలి ధ్రుపత్రాలని నిర్ధారణ అయితే వాటి రద్దు చేయాలి, పూర్తి వివరాలు తెలియకుండా జారిచేసిన తహసీల్దార్ రెవెన్యూ సిబ్బంది పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి ఆదివాసీ ప్రాంతంలో సర్వ హక్కులు ఆదివాసులకే చెందుతుంది కానీ గిరిజనేతరులకు తప్పుడు ధ్రువ పత్రాలు జరిచేయడం తో నిజమైన ఆదివాసులకు అన్యాయం జరుగుతుంది, ఇప్పటికే గిరిజనేతరులు భీనామీలను అడ్డు పెట్టుకుని ఆదివాసీలా భూములు ఆక్రమించుకుని పెద్ద పెద్ద భవంతులు నిర్మించుకుంటున్నారు ఇది ఇలాగే సాగితే ఆదివాసులు మనుగడ ఆగమ్యాగోచారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేసారు, కో కన్వీనర్ పి రవీంద్ర మాట్లాడుతూ ఆదివాసీలా భూములు ఆదివాసీ నాయకులు ముసుగులో ఉన్నా అధికార పార్టీ ప్రతినిధులు తమ సొంత గిరిజనేతరులకు దోచిపెడుతున్నారు వారి భారినుండి ఆదివాసులను కాపాడుతాం అదే జేఏసీ లక్ష్యం అని పేర్కొన్నారు, ఆదివాసీల అటవీ సంపద అయినా బాక్సయిట్,కాల్సైట్ వంటివి అక్రమంగా దోచుకుంటున్నారు వారి ఆగడలు సాగనివ్వం, ఆదివాసీలా జోలికి వస్తే సహించేది లేదు అని అగ్రహం వెలిబుచ్చారు, ఈ నెల 13 న భద్రాచలం లో జరిగే ఆదివాసీ జాతీయ స్థాయి సదస్సులో అన్ని ప్రాంతాల్లో ఆదివాసీలపై జరుగుతున్న అన్యాయల పై సమిక్ష సమావేశం లో చర్చించి జాతీయ ట్రైబల్ కమిషన్ దృష్టిలో పెడుతామని జేఏసీ ఒక ప్రకటన లో తెలియ జేశారు.. అలాగే కో కన్వీనర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ నాన్ షెడ్యూల్లో ఉన్న ఐదు పంచాయతీలను షెడ్యూల్ ప్రాంతంలో చేర్పించాలి అక్కడ భూమి దోసుకుంటున్న వారిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి గిరిజనులకు న్యాయం చేయాలి అమాయక ప్రజలను మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి. ఈ కార్యక్రమంలో కన్వీనర్ చిట్టా మురళి ,జేఏసీ మహిళా కన్వీనర్ కాసులమ్మ ఆదివాసీ జేఏసీ యువజన నాయకులు పాంగి సన్యాసి పాల్గొన్నారు.

## లుంగపర్తి అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవం



**అనంతగిరి(అల్లూరి జిల్లా) సెప్టెంబర్ 07 (జన సూర్య శ్రీ) :-** మండలంలోని లుంగపర్తి సెక్టర్ పరిది లోని లుంగపర్తి అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ ఝన్సీ ఆధ్వర్యంలో" పోషణ మహోత్సవ కార్యక్రమం"గురువారం నిర్వహించారు. లుంగ పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు , మంజు భార్గవి గర్భవతులు,బాలింతలు కిషోర్ బాలికలు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు, లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న పోషక ఆహార కిడ్స్ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్స్ సూచించారు, మాన్సీ. మండల కోఆర్డినేటర్ మాట్లాడుతూ ఆరు నెలలు దాటిన పిల్లలకు తల్లి పాలు సరిపోదు కాబట్టి అదనపాహారం అనేది అలవాటు చెయ్యాలి, అంగన్వాడి సెంటర్ లో బాల అమృతము అది గోరువెచ్చని నీరు దగ్గర ఒకటి లేదా రెండు స్పూన్లు కలిపి మీ పిల్లలకు తినిపించాలి. గర్భవతులు ఆకుకూరలు తినాలి. ముఖ్యముగా మన ఏజెన్సీ ప్రాంతంలో మునగాకు కూరలు తినాలి అలా తినడం వలన రక్తహీనత నుంచి బయటపడొచ్చు. అనంతరం ఈ కార్యక్రమంలో ఆరు నెలలు దాటిన పిల్లలకు వయసుకు బరువుకు తగ్గ ఎత్తు ఎత్తుకు తగ్గ పొడవు చిన్న పిల్లలకు బెస్ట్ గిఫ్ట్ ఇవ్వడం జరిగినది, అలాగే ఆరు నెలలు దాటిన పిల్లలకు అన్న ప్రాసన్న కార్యక్రమం చేయడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమములో అంగన్వాడి సూపర్వైజర్ ఝన్సీ రాణి, జయ గాయత్రి, మాన్సీ మండల్ కో ఆర్డినేటర్ సంపత్ కుమార్, మాన్సీ కస్టర్ కోఆర్డినేటర్ కె అప్పలకొండ, అంగన్వాడి యూ నియన్ టీచర్, కళావతి, స్థానిక అంగన్వాడి టీచర్, సంగీత, అంగన్వాడి టీచర్స్, అంగన్వాడి ఆయాలు,ఆశ కార్యకర్తలు,మన్సీ మిత్రులు , ఈశ్వరరావు, భైరవమూర్తి, బాలరాజు పాల్గొన్నారు.

## లేపాక్షిలో ప్రధానమంత్రి జాతీయ అప్రెంటీస్ మేళా.

**లేపాక్షి, సెప్టెంబర్ 7, (జనసూర్య శ్రీ):-** మండల కేంద్రమైన లేపాక్షి కి సమీపంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల లో ఈనెల 11న ప్రధానమంత్రి జాతీయ అప్రెంటీస్ మేళ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రాయపరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కళాశాలల్లో ఉత్తీర్ణత సాధించిన వారు పదవ తరగతి సర్టిఫికెట్ తో పాటు అప్రెంటిస్ మేళా కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. ఈ మేళాలో పాల్గొనేవారు పదవ తరగతి మార్కుల జాబితా, ఐటిఐ పాస్ సర్టిఫికెట్, ఎన్ టి సి సర్టిఫికెట్, ఆధార్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్ ,బ్యాంక్ పాస్ బుక్, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లను మూడు సెట్లు వెంట తీసుకురావాలని ప్రిన్సిపల్ రాయపరెడ్డి తెలిపారు .ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ అధికారులు ,పరిశ్రమల అధినేతలు హాజరై అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని ప్రిన్సిపల్ రాయప రెడ్డి తెలిపారు.

## టిడిపి కాటికి సిద్ధమైన పార్టీ.


-దింపుడు కల్లం ఆశతో వున్న టిడిపి.

-జగనన్న ఇళ్ల నిర్మాణాలకు మంత్రి భూమి పూజ...



**కుందుర్పి, సెప్టెంబర్, 7, (జనశూర్య శ్రీ ):-** తెలుగుదేశం పార్టీ కాటికి సిద్ధమైందని దింపుడు కళ్ళం ఆశతో టిడిపి పార్టీ ఉందని, రాష్ట్ర శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషా చరణ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని తెనగల్లు గ్రామంలో గురువారం వైయస్సార్ జగనన్న కాలనీలో జగనన్న నూతన గృహ నిర్మాణం స్థలాల వద్ద ఇల్లు నిర్మాణం పనులకు భూమి పూజ చేసి ప్రారంభం చేశారు. కుందుర్పి పట్టణానికి సంబంధించిన పలువురు టిడిపి కార్యకర్తలు రెండు కుటుంబాల వారు మంత్రి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీ లోకి చేరి ఆ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. స్థానిక తెనగల్లుగ్రామ సర్పంచ్ వరలక్ష్మి వెంకటేష్ అధ్యక్షతన సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగనన్న వలన ప్రతి కుటుంబం చల్లగా ఉందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వాన్ని వదులుకునేందుకు ప్రజలు సిద్ధంగా లేరని వివరించారు. వైకాపా పార్టీ శ్రేణులంతా నా కుటుంబ సభ్యులేనని, ఇక్కడ ఏ ఒక్కరికి అన్యాయం జరగదని తెలిపారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 175కు సీట్లు అన్ని గ్యారెంటీ గెలుస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. జగనన్న సంక్షేమ పథకాలు హోరుకు ప్రతిపక్ష పార్టీ టిడిపి వైపు చూసే వాళ్ళు లేరన్నారు. టిడిపి మహానాడులో సొంత భజన చేసుకుంటూ దింపుడు కల్లం ఆశతో బతుకుతుందని ఎద్దేవా చేశారు. అనంతరం పార్టీలో చేరిన వారిలో సజ్జల రుద్రమ్మ యార్మినేటర్, ఆమె కుమారుడు మంజునాథ్ చేరినారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తార్పణ చేసిన ముస్లిం సోదరులు



**పమిడిముక్కల సెప్టెంబర్ 07 (జన సూర్య శ్రీ).** స్థానిక అలీనఖీపాలెం గ్రామంలో మొహమ్మద్ ప్రవక్త మనవడైన హజరత్ ఇమామ్ హుస్సేన్ (అ.స ) 40వ రోజు అర్బాయిన్ సందర్భంగా అలినఖీపాలెంలోనీ హజరత్ ఇమామ్ కమిటీ ఆధ్వర్యంలో అలం ,జారీలను గ్రామంలో ఊరేగించారు. అనంతరం ఆషుర్ ఖానా ఇమామ్ హుస్సేన్ వద్ద రక్తార్పణ చేసి ఘన నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో మౌలానా సయ్యద్ మీరాజ్ మహిది బిజోనోరి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.

## అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు.



**లేపాక్షి, సెప్టెంబర్ 7, (జనసూర్య శ్రీ):-** మండల పరిధిలోని బిసల మానేపల్లి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలు గీత ,మమతల ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి 30వ తేదీ వరకు పౌష్టికాహార వారోత్సవాలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలు ఆహార విషయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అంగన్వాడీ కార్యకర్తలు వివరించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారికి కలిగే లాభాలను వివరించారు. గర్భవతులు బాలింతలు మొలక ఎత్తిన గింజలు, ఆకుకూరలు, కూరగాయలు ,పాలు, పళ్ళు తదితర పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అదే విధంగా గర్భవతులు బాలింతలకు ఏ సమస్య వచ్చినా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సహాయకురాలు చౌడమ్మ ,బాలింతలు, గర్భవతులు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## అనంత కోర్ట్ ఉద్యోగి నిజాయితీ



పోగొట్టుకున్న గోల్డ్ చైన్ ను బాధితులకు అప్పగించిన కోర్టు ఉద్యోగి హేమలత

ప్రోత్సహించిన భర్త ప్రముఖ పాత్రికేయులు తలారి రామ్

బాధితులకు స్వయంగా భార్యాభర్తలే అందించేలా ఏర్పాటు చేసిన సెక్యూరిటీ సిబ్బంది

**అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 7 (జన సూర్య శ్రీ) :** తిరుమలలో వెంకటేశ్వర స్వామి దర్శించుకోవడానికి శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శన్ ద్వారా వెళ్తుండగా, అనంతపురం కోర్టులో స్టెనోగా పనిచేస్తున్న హేమలతకు బంగారు చైన్ కనిపించినట్లు పేర్కొన్నారు. కిందపడిన బంగారు గొలుసును తీసుకుని, ముందు వెళ్తున్న తన భర్తకు చూపించి బాధితులకు అందే చూడాలని కోరింది... భర్త ప్రముఖ పాత్రికేయులు తలారి రామాంజనేయులు కూడా తన సతీమణి హేమలతను మెచ్చుకొని, వెంటనే సెక్యూరిటీ సిబ్బంది వద్దకు వెళ్లి 2.5 తులాల బంగారు చైనును వారికి అప్పగించారు. బాధితురాలికి న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. సెక్యూరిటీ సిబ్బంది సీసీ కెమెరా ఫుటేజీ ఆధారం చేసుకుని తమిళనాడుకు చెందిన వారు ఈ బంగారు గొలుసును పోగొట్టుకున్నట్లు నిర్ధారించుకున్నారు. పోగొట్టుకున్న సొత్తును అందజేసిన హేమలత, తలారి రామ్ దంపతుల చేతుల మీదుగా అందజేస్తే సబబుగా ఉంటుందని భావించారు... బాధితురాలిని గుర్తించి, నిజాయితీగా చైన్ ఇచ్చిన హేమలత దంపతుల చేతుల మీదుగా బంగారు గొలుసును అందించారు.. ఈ సందర్భంగా పోగొట్టుకున్న గొలుసును నిజాయితీగా తెచ్చి ఇచ్చినందుకు ఆ దంపతులకు తమిళనాడు బాధితురాలి తోపాటు సెక్యూరిటీ సిబ్బంది అభినందనలు తెలిపినట్లు. పేర్కొన్నారు

## ఒకే దేశం ఒకే ఎన్నిక.



**పుట్లూరు సెప్టెంబర్ 07, ( జన సూర్య శ్రీ ) : -** భారతీయ జనతా పార్టీ పుట్లూరు మండలం, మండల అధ్యక్షుడు కుందూ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో పుట్లూరు మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. మన భారతదేశం అంచెలు అంచెలుగా ఎదుగుతున్నది. ఇప్పటికే ప్రపంచంలో అన్ని దేశాలకు భారతదేశం ఒక శక్తి వంతమైన దేశమని తెలుసుకున్నాయి. ఇంకా అభివృద్ధి చెందాలంటే మన దేశం లో ఒకే దేశం ఒకే ఎన్నిక జరిగినప్పుడే అది సాధ్యమవుతుంది. కావున అన్ని రాష్ట్రాలు ఒకే దేశం ఓకే ఎన్నికకు సహకరించాలని, దీనికి 7 ప్రతిపాదనలతో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం కమిటి నిర్ణయించింది. ఈ జమ్లి ఎన్నికల వలన ఏ రాష్ట్రంలోనూ, ప్రతి సంవత్సరం, మూడు నెలలకు, ఆరు నెలలకు ఒకసారి, ఎన్నికలు జరుగకుండా, దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయి. ప్రధానమంత్రి స్థిరంగా ఉండి ఐదు సంవత్సరాలు పరిపాలించే అవకాశం ఉంటుంది. ఆ విధంగా ఎన్నికలు జరిగితే దేశం అభివృద్ధిలో ముందుకు పోవడానికి సాధ్యమవుతుంది. భారతదేశాన్ని ప్రపంచంలో అగ్ర దేశంగా నిలపడం సాధ్యమవుతుంది. కాబట్టి అన్ని రాష్ట్రాలు జెమిలి ఎన్నికలు సహకరించాలని భారతీయ జనతా పార్టీ పుట్లూరు మండల శాఖ డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో పుట్లూరు ఉపాధ్యక్షుడు రామి రెడ్డి నరసింహారెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, ఎం వెంకటయ్య, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రాగేని రామంజి యాదవ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు రామ్మోహన్, మండల ప్రధాన కార్యదర్శి బి. రామాంజనేయరెడ్డి, అంజి, గోపాల్, మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ కార్యకర్త చేన్నారెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న బి.ఎస్ మక్బుల్ అహ్మద్...



**తనకల్లు /కదిరి సెప్టెంబర్ 7 (జన సూర్య శ్రీ) :** కదిరి టౌన్ అమృత ఫంక్షన్ హాల్ నందు కదిరి టౌన్ మారుతి నగర్ చెందిన శ్రీ భూక్య హామే నాయక్ కుమారుడు చి.. డాక్టర్ బి. నాగేంద్ర నాయక్ డాక్టర్ ఏ .రోహిణి వివాహ వేడుకలో కదిరి నియోజకవర్గ నేత బి ఎస్ మక్బూల్ అహ్మద్ పాల్గొన్నారు. నూతన వధూవరులు నిండు నూరేళ్లు పిల్లాపాపలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా హాయిగా జీవించాలని ఆశీర్వదించారు.

## పేదల అభ్యున్నతికే సంక్షేమ పథకాలు



ఎమ్మెల్యే జొన్నలగడ్డ

**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 7 (జన సూర్య శ్రీ) :** పేదల అభ్యున్నతికే ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తెలిపారు. గురువారంశింగనమల మండలం చిల్లేపల్లి, కొరివిపల్లి, జులాకాల్వ, పి. జలాలపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా ? లేదా అని ఆడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్దిని బుక్ లెట్ ప్రజలకు అందించారు. గ్రామాల్లో తమ దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. ప్రభుత్వంపై బురద జల్లడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలు అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజల్ని మభ్యపెడుతున్నాయి. వాటిని తిప్పి కొట్టాలన్నారు. ప్రతి ఒక్కరికీ సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందేలా చేస్తున్నారన్నారు. కొరివిపల్లి గ్రామంలో నాలుగున్నరేళ్లల్లో వైస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో డి. పద్మావతి కుటుంబానికి దాదాపు రూ.5,71,055 లక్షలు లబ్ది చేకూరిందన్నారు.సీఎం వైస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం కొనసాగుతోంది, దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజా బలంతో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి, డి.సి.యం.యస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి, వైస్సార్సీపీ నాయకులు కంచి రెడ్డి భాస్కర్ రెడ్డి, సర్పంచులు రాజారెడ్డి, శ్రీనివాసు రెడ్డి, మండల అధికారులు, వైస్సార్సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ లో ఎమ్మెల్యే సిద్ధారెడ్డి



**తనకల్లు/ కదిరి సెప్టెంబర్ 7 జన సూర్య శ్రీ :** రాయచోటి టౌన్ అభి కన్వెన్షన్ హాల్ లో నల్లచెరువు మండలం, నడిమిపల్లి వాస్తవ్యులు మిట్టపల్లి నాగభయా రెడ్డి కొడుకు సనత్ కుమార్ రెడ్డి , రాయచోటి మండలం చెన్నముక్క పల్లె కు చెందిన గాలివీటి శివరామిరెడ్డి కుమార్తె అంజుశ్రీ ల వివాహ రిసెప్షన్ లో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు నీటి సరఫరా బంద్...

మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న.



**ధర్మవరం సెప్టెంబర్7 (జన సూర్య శ్రీ )** ధర్మవరం పురపాలక సంఘ నీటి సరఫరాకు సంబంధించిన తమ్మాపురం వాటర్ వర్క్స్ నందు మనీ ఫోల్డ్ పైప్ లైన్ లీకేజీ కావడంతో భారీగా నీరు వృధా అవుతున్నాయని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు.ఆ పైప్ లైన్ మరమ్మత్తు కోసం వెల్డింగ్ చేయవలసి ఉన్నందున, శుక్రవారం (నేడు)ధర్మవరం పట్టణానికి నీటి సరఫరాను ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించవలసినదిగా కోరారు.

## చంద్రబాబు నాయుడు వెంట ప్రయాణించిన మాజీ జెడ్పిటిసి



**బుక్కరాయ సముద్రం సెప్టెంబర్ 5 (జనసూర్యశ్రీ).** టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంట కళ్యాణదుర్గం నుంచి అనంతపురం వరకు టీడీపీ జిల్లా అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసి రామలింగారెడ్డి చంద్రబాబు వ్యక్తిగత స్వంత కారు కలిసి ప్రయాణించారు.మాజీ జెడ్పిటిసి ప్రజలకు చేస్తున్న సేవ కార్యక్రమలను చంద్రబాబు నాయుడు ప్రశంసించారు.కారు లో ప్రస్తుతం శింగనమల నియోజకవర్గం లో జరుగుతున్న రాజకీయా పరిస్థితులుపై చర్చించారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని పటిష్ట పరిచేందుకు కృషి చేయాలని చంద్రబాబు మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి సూచించారు.

## ఎస్సీ రైతులకు కిచెన్ గార్డెన్ కూరగాయల కిట్లు ఎమ్మెల్యే అందించిన వైవిఆర్.



**పామిడి సెప్టెంబర్ 07 ( జన సూర్య శ్రీ ):-** గుంతకల్ మండల పరిధిలోని ఎస్సీ కులాలకు చెందిన 77 మంది రైతులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కిచెన్ గార్డెన్ కూరగాయల కిట్లు ను ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు ఈ క్రమంలో డైరెక్టర్ యుగంధర్ రెడ్డి రామస్వామి గుడి డైరెక్టర్ మల్లికార్జున శాస్త్రి ఎస్సీ కుల సంఘ నాయకుడు భావన , సచివాలయ మండల కన్వీనర్ గోవింద నాయక్ సర్పంచ్ సుధాకర్ ఎంపిటిసి పరశురాముడు అంజి ఎస్సీ రామాంజనేయులు ఎస్సీ గుండాల గోపాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నార

# తహసిల్దార్ కార్యాలయంలో ఇద్దరే ఇద్దరు విధులకు హాజరు..





- అధికారులు కోసం ప్రజలు పడిగాపులు..
- సమయపాలన పాటించని అధికారులు.
- ఇక చేసేది ఏమీ లేక వెను తిరిగిన ప్రజలు, రైతులు

**కుందుర్పి, సెప్టెంబర్,7,( జన సూర్య శ్రీ):-** స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో గురువారం డిటి ,తిప్పేస్వామి ,సీనియర్ అసిస్టెంట్, నాగరాజు ఇద్దరే ఇద్దరు వీధులకు హాజరయ్యారు. తద్వారా మిగిలిన తాహసిల్దార్, అధికారి వీఆర్వో అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్, లు హాజరు కాలేదు. దీంతో వివిద గ్రామాల ప్రజలను పనుల నిమిత్తం విచ్చేసిన రైతులు కార్యాలయం చుట్టూ చెట్ల కింద నిరీక్షిస్తూ, అధికారుల కోసం పడి కాపులు కాశారు. చివరకు అధికారులు ఎంతసేపైనా రాకపోగా ఎదురు చూసి చూసి జనం విసుగుచెంది ఇక చేసేదేమీ లేక తెల్ల ముఖం వేసుకొని వెను తిరిగారు. పని నిమిత్తం తాహసిల్దార్ విజయ్ కుమారి , ఈ సర్వే డిటి, వీఆర్వోలు కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయంకు ఎన్నికల జాబిత పై వెళ్లినట్లు అధికారులచే సమాచారం తెలిసింది . రెవెన్యూ అధికారుల సమయపాలన పాటించడంలేదు. విదులకు అధికారులు వచ్చిన 10 గంటలకు రావాల్సి ఉండగా, 12గంటలకు రాగ, రెండు గంటలు పాట ఆలస్యంగా హాజరైయ్యారని, ఆర్,టి,ఐ నాయకుల, ఈరన్న, శ్రీనివాసులు, రైతులు తెలిపారు. మా సమస్యలు పరిష్కారాలు అయ్యేది ఎన్నాడని ప్రశ్నించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం మండలంలోని సీగలపల్లి, తూముకుంట, కృష్ణాపురం నాగేపల్లి, బోదపల్లి,ఎస్, మల్లాపురం ,మహిళలు, ప్రజలు రైతులు కార్యాలయం అధిక సంఖ్యలో విచ్చేశారు. రెవెన్యూ అధికారులు విధి నిర్వహణ సమయంలో చరవాణి ద్వారా పోన్ చేసిన రైతులకు అధికారులు స్పందించడం లేదని వాపోయారు తమ పాసుబుక్ లో వున్న పలు సర్వే నంబర్లు తప్పులు తడకగా మారింది. వీటిని సరిచేసి రెవెన్యూ వైబు ల్యాండ్లో పొందుపరిచేలా నమోదు చేయాలని తాహసిల్దార్ కు ఫిర్యాదు చేయడానికి రైతులు వచ్చి తిండి తిప్పలు లేక వెనుతిరిగారు . బసాపురం గ్రామంలో 30 మంది రైతులకు పొలంలో వెళ్లడానికి దారి లేక తీవ్ర ఇక్కట్లో పడుతున్నారు దారి ను పరిష్కరించాలని 2023 ఫిబ్రవరి 27న తాహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించామన్నారు. నేటికీ పరిష్కారం కాలేదని ఆ గ్రామ రైతులు జన సూర్య శ్రీ ప్రతినిధితో ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఓ రైతు పొలంలో రాస్తా కొనసాగేదని, ప్రస్తుతం ఆ రైతు జెసిబితో గుంత తవ్వి కంచే వేసి ఆ రాస్తాను రద్దు చేశారు . మరో రైతు పొలంలో వీఆర్వో, సర్వేర్ తాహసిల్దార్ అధికారులు రాస్తా విడిపిస్తామని రైతులకు చెప్పిన నా పొలంలో రాస్తా వదలనని రైతు నిరాకరించారు. ఇప్పటికైనా అధికారులు విధులకు హాజరు సమయపాలన పాటించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రజలు కోరారు.

# పాత ఈవీఎం గోడౌన్ లను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్






**అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 07 :** అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ లో ఉన్న పాత ఈవీఎం గోడౌన్ లను జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ తనిఖీ చేశారు. గురువారం డిఆర్ఓ గాయత్రీదేవి, ఆర్డీవో మధుసూదన్, పలువురు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జాయింట్ కలెక్టర్ పాత ఈవీఎం గోడౌన్ లను తనిఖీ చేశారు ఈ సందర్భంగా అందరి సమక్షంలో ఆయా ఈవీఎం గోదాము గదుల తలుపులకు ఉన్న సీళ్లను జాయింట్ కలెక్టర్ తీయించారు. ఆ తర్వాత లోపల భద్రపరిచిన పాత ఈవీఎం యంత్రాలతో పాటు గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీఎంలను భద్రపరుస్తున్న తీరు పట్ల జాయింట్ కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇక్కడ భద్రపరిచిన పాత ఈవీఎంలను హైదరాబాద్ , ఘజియాబాద్ కి తరలించడం జరుగుతుందని, ఈవీఎంలను స్కాన్ చేసి పంపించడం జరుగుతుందన్నారు. ఈవీఎంలను స్కానింగ్ చేసే ప్రక్రియను మొదలుపెట్టగా, స్కానింగ్ ను త్వరగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికలు విభాగం సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు శరీర దృఢత్వాన్ని పెంచుతాయి.. హెచ్ఎం. శైలజ





**ధర్మవరం టౌన్ సెప్టెంబర్ 7. (జన సూర్య శ్రీ).** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు మంచి ఆరోగ్యం, శరీర దృఢత్వాన్ని పెంచుతాయని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం. శైలజ తెలిపారు. ఈ సందర్భంగా క్రీడా మైదానంలో గురువారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో భాగంగా మండల స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను ఎంఈఓ-1. రాజేశ్వరి, ఎంఈఓ-2. గోపాల్ నాయక్ లు ప్రారంభించారు. మండల స్థాయి పోటీలు అండర్-14, అండర్-17 స్థాయిలలో నిర్వహించారు. ఈ మండల స్థాయి క్రీడా పోటీలకు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్రీడల్లో వాలీబాల్, బాల్ బాడ్మింటన్, టెన్నికాయిట్, కోకో, కబడ్డీ, యోగ, బ్యాడ్మింటన్ లాంటి ఏడు క్రీడా అంశాల కు పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహ భరితంగా జరిగాయి. శుక్రవారం నాడు అథెంటిక్స్లో పరుగు పందెం, విసురుట, ఎగురుట లాంటి పోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఎంఈఓ లు, హెచ్ఎం లు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలులో కూడా విద్యార్థులను తీర్చడమే పాఠశాలల యొక్క ముఖ్య లక్ష్యమని వారు తెలిపారు. ఈ మండల స్థాయి పోటీలలో వివిధ క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారికి నియోజకవర్గస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ సాయి పోటీలకు వాలీబాల్, బాల్ బాడ్మింటన్, టెన్నికాయిట్, కోకో, కబడ్డీ, యోగ, బ్యాడ్మింటన్ ను పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్ వేణుగోపాలాచార్యులు, పీడీలు నాగేంద్ర, రఘునాథరావు, లక్ష్మీనారాయణ, పద్మ, అశ్విని, జగదీష్, మల్లేష్ తో పాటు ప్రైవేట్ పాఠశాలల పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

## టిడిపి నేత బట్ట బుగ్గయ్య చౌదరి జన్మదిన సందర్భంగా అన్నదానం



**అనంతపురం సెప్టెంబర్ 7 (జనసూర్యశ్రీ).** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి బట్ట బుగ్గయ్య చౌదరి జన్మదినం సందర్భంగా సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 500 మందికి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ ,రాష్ట్ర కార్యదర్శి జేఎల్ మురళీధర్ , అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ పి కృష్ణ కుమార్ , తెలుగుదేశం పార్టీ నాయకులు జలది మదన్మోహన్ , ఇస్మాయిల్ , గురు నగర బాలకృష్ణ అభిమానులు సంఘం నాయకులు మార్కెట్ శ్రీధర్ , అనిల్ ,సునీల్ ,ఆకులు యాదవ్, అబ్దుల్ ,గంగాద్రి మహిళా నాయకురాలు లక్ష్మీ నాయుడు ,అమ్మ చల్లా ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ వేతన దారుల కుటుంబ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు.

.ఎంపీడీవో ఏవివి కుమార్.



**అనంతగిరి (అల్లూరి జిల్లా) సెప్టెంబర్ 07 (జన సూర్య శ్రీ):-** అనంతగిరి మండలంలో గల 24 గ్రామ పంచాయతీలలో ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల కుటుంబ సభ్యులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంతో 2018 %-- % 2024 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి జాబ్ కార్డులో 100 రోజులు పూర్తి చేసుకునీ ఉన్నట్లయితే ఆ కుటుంబంలో ఉన్న 18 - 30 సంవత్సరపు లోపు గల యువతీ, యువకులకు, విద్య అర్హత 10 తరగతి నుండి డిగ్రీ ( సీడాప్ సొసైటీ ) ద్వారా ఉచిత భోజనం, వసతి శిక్షణ కల్పిస్తూ శిక్షణ రోజు 272 రూపాయలు వేతనను చెల్లిస్తూ శిక్షణ అనంతరం 100 శాతం ఉద్యోగం కల్పిస్తారు. అర్హత గల యువతీ యువకులు 8 తారీకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో విద్యార్హత పత్రాన్ని తెచ్చి పేర్లను నమోదు చేసుకోవాలని ఎటువంటి సందేహం ఉన్నట్లయితే ఈ ఫోన్ నెంబర్ కి కాంటాక్ట్ చేయగలరని 9491070295 ఎంపీడీవో ఏవివి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## 12న మండల సర్వసభ్య సమావేశం



**కొండాపురం సెప్టెంబర్ 7 (జన సూర్య శ్రీ ):** స్థానిక వెలుగు కార్యాలయంలో సభా భవనంలో 12న మండల సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ పరిపాలన అధికారి పి.శ్రీనివాసులు రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని ప్రధాన సమస్యలపై చర్చిస్తామన్నారు. అన్ని శాఖల అధికారులు ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి నివేదికలను తీసుకురావాలని సూచించారు. ˇతినిధులందరూ కూడా హాజరుకావాలని కోరారు

# దమ్ముంటే కాపు అభ్యర్థిత్వాన్ని ప్రకటించుకోవాలి





- కాలవ సవాల్

**రాయదుర్గం సెప్టెంబర్ 7 (జనసూర్యశ్రీ)** : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాయదుర్గం పర్యటన నభూతో నభవిష్యతి అన్న రీతిలో సాగిందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తన పేరును(కాలవ శ్రీనివాసులు) చంద్రబాబు ప్రకటించిన సందర్భంగా గురువారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అక్కడే విలేకర్లతో మాట్లాడారు. ఐదేళ్ల తర్వాత రాయదుర్గానికి వచ్చిన చంద్రబాబుకు అడుగడునా జనం నీరాజనాలు పలికారన్నారు. ఆయన నాయకత్వం ఈ రాష్ట్రానికి చారిత్రక అవసరమనే సత్యాన్ని రాయదుర్గం ప్రజానీకం చాటడం భవిష్యత్తు విజయానికి సంకేతమని ఆయన పేర్కొన్నారు. పార్టీలో తన స్థాయి ఏంటో, అధినాయకుడికి తనపై ఉన్న ప్రేమానురాగాలు ఎలాంటివో చంద్రబాబు మాటల్లో స్పష్టమైందన్నారు. తాను కుప్పం వెళ్లి తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించాల్సిన అవసరం లేదని చంద్రబాబు పేర్కొన్నారు. అలాగే రాయదుర్గంలో టిడిపి సీనియర్ నాయకులు, పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఉన్నారని, ఎప్పుడూ కూడా ఆయనే అభ్యర్థిగా ఉంటాడని ప్రకటించడంపై కృతజ్ఞత తెలిపారు. 2024 లోనే కాకుండా మున్ముందు కూడా కాలవ శ్రీనివాసులే ఉంటాడని చెప్పడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. మంగళవారం జరిగిన బహిరంగ సభలో తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించలేదని ఒక పత్రికలో ప్రత్యేకంగా దుష్ప్రచారం చేసిన "కాపు"నకు ఈ ప్రకటన చెంప పెట్టుగా మారిందన్నారు. మా నాయకుడు చంద్రబాబుకు తనపై ఉన్న నమ్మకంతో తాను ఆనాడే 2024లో రాయదుర్గం అభ్యర్థిగా ఉంటానని స్పష్టంగా ప్రకటించిన మాట కాపు మర్చిపోయాడు ఎమ్మెల్యేకి అతని పార్టీలో అంతా స్థానమే ఉంటే రాయదుర్గం వైసీపీ అభ్యర్థిగా జగన్మోహన్ రెడ్డితో ప్రకటించుకోవాలని కాలవ శ్రీనివాసులు సవాలు విసిరారు. పనికిమాలిన, చెత్త ఎమ్మెల్యే "కాపు" తనపై దుష్ప్రచారం చేస్తున్నాడు . పొరపాటున వైసిపి అభ్యర్థిగా కాపు రామచంద్రారెడ్డి పేరును జగన్మోహన్ రెడ్డి ప్రకటిస్తే తాను 50 వేల మెజార్టీతో విజయం సాధిస్తానని కాలవ ధీమా వ్యక్తంచేశారు. స్వయంగా వైసిపి పార్టీ వాళ్లే "కాపు"నకు టికెట్ రాదని రాయదుర్గంలో జోరుగా ప్రచారం సాగిస్తున్నారన్నారు. కాపు కుటుంబ సభ్యులంతా రాయదుర్గంలో ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని, కర్ణాటక మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని, అలాగే పెద్ద ఎత్తున అక్రమంగా ఇసుకను కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. "కాపు"నకు పౌరుషం ఉంటే తాను చేసిన సవాల్ ను స్వీకరించి వారంలోగా రాయదుర్గం అభ్యర్థిగా తన పేరును జగన్మోహన్ రెడ్డి నోటి ద్వారా ప్రకటించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు హనుమంత రెడ్డి, కురుబ హనుమంతు, బలరామి రెడ్డి, లాలేప్ప, క్లస్టర్ ఇంఛార్జీ కాలవ సన్నన్న, పోరాళ్ల పురుషోత్తం, ఇనాయత్, కేశవ రెడ్డి, మైనార్టీ సెక్ ఉస్మాన్,మాజీ జెడ్పిటిసి విజయ్ కుమార్, సర్పంచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లిలో ఫేక్ డాక్యుమెంట్ సృష్టికర్తలు.

చనిపోయిన వ్యక్తి పేరుతో రిజిస్ట్రేషన్...

అక్రమాలకు పాల్పడిన మదనపల్లి సబ్ రిజిస్టర్ అధికారులు..

న్యాయం చేయాలని వారసులు రూరల్ పోలీస్ స్టేషన్లో వినతి....

**మదనపల్లి సెప్టెంబర్ 7 (జనసూర్య శ్రీ)** : మదనపల్లి పరిసర ప్రాంతాల్లో భూముల ధరలు భారీగా పెరిగిపోయాయి ఎకరా భూమి కోట్లు విలువ చేస్తున్నడంతో పేక్ డాక్యుమెంట్లు సృష్టించి అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తూన్నారని 23 ఏళ్ళు క్రితం మరణించిన వ్యక్తి పేరు పై భూమి ప్రస్తుతం రిజిస్ట్రేషన్ల పర్వం కొనసాగడంతో పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేశారు. మదనపల్లె పరిసర ప్రాంతాల్లో ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించేవారు అనేకమంది పుట్టుకొస్తున్నారు. నకిలీ డాక్యుమెంట్లు యదేచ్ఛగా తయారుచేసి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేసే అధికారులు, సిబ్బందికి మూడుపులు ముట్టజెప్పి అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. వీటి వల్ల నిజమైన భూమి యజమానులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సుమారు 6 ఎకరాల భూములకు అసలైన భూ యజమానులకు కాకుండా వేరే వాళ్ల పై రిజిస్ట్రేషన్ అయిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ బయటపడడంతో ఈ భూములకు సంబంధించిన వారసులు న్యాయం చేయాలని విన్నవించుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను బాధితులైన వారు తెలియజేశారు. మదనపల్లి రూరల్ మండలం, అంకిశెట్టిపల్లి రెవెన్యూ పరిధిలోని, చిప్పిలి గ్రామం, బెంగళూరు రోడ్డులోని సిలోయం కంటి ఆస్పత్రి ఎదురుగా ఉన్న సర్వేనెంబర్ 225, 226/1,2,3లో ఉన్న సెటిల్మెంట్ భూములు, 314/2,314/4 ఉన్న డికేటి భూములు కదిరప్ప కుమారుడు జన్నే రామన్న పేరుతో ఉన్నాయి. ఈ భూములను 1948లో అన్నా సాగరం కుటుంబీకుల నుండి జన్నే రామన్న కొనుగోలు చేశాడు. అప్పటినుండి వీరి ఆధీనంలోనే ఈ భూములు ఉన్నాయి. 2000 సంవత్సరం నవంబర్ 27న జన్నే రామన్న మృతి చెందాడు. మృతి చెందిన జన్నే రామన్నకు పెద్ద భార్య వెంకటమ్మ, చిన్న భార్య పాపులమ్మలు ఉన్నారు. వెంకటమ్మకు జన్నే కృష్ణమూర్తి, వెంకటరమణ, నరసింహులు, నారాయణ, గోపాలకృష్ణ ఐదు మంది కుమారులు ఉన్నారు. చిన్న భార్య పాపులమ్మకు గణపతి, రామ్మూర్తి ఇద్దరు కుమారులు ఉన్నారు. 2000 సంవత్సరంలో చనిపోయిన రామన్న పేరుతో ఉన్న భూములను 23 ఏళ్ల తర్వాత ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి జే .రామయ్య, జె రమేష్, జయలక్ష్మి, కే .పద్మావతి అనేవారు శివ శంకర్ నాయక్, నరసింహులు నాయక్, బుక్కే వెంకటరమణ నాయక్, కంగేరి నందా అనువారికి అమ్మి వేశారు. ఈ తప్పుడు డాక్యుమెంట్లతో ఇదే ఏడాది జూన్ 12న మదనపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు . ఈ



భూముల విషయమై 2008 నుండి స్థానిక కోర్టులో కేసు నడుస్తుంది. దౌర్జన్యంతో వివాదంలో ఉన్న భూములోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్నారు. కోర్టులో విచారణలో ఉన్న తమ వారసత్వంగా ఉన్న భూములను ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేస్తారని సబ్ రిజిస్టర్ కార్యాలయం అధికారులను ప్రశ్నించారు. 23 ఏళ్ల ముందు చనిపోయిన వ్యక్తి పేరుతో ఉన్న భూములను ఏ విధంగా తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్టర్ చేసుకుంటారని మండిపడ్డారు. తమకు న్యాయం చేయాలని రామన్న పెద్ద భార్య కుమారులు జన్నే కృష్ణమూర్తి, వెంకటరమణ ,నరసింహులు, నారాయణ, గోపాలకృష్ణులు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

# డుంగాల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం....



ప్రారంభించిన ఎమ్మెల్యే నవాజ్ భాషా,



**మదనపల్లి సెప్టెంబర్ 7 (జనసూర్య శ్రీ )** : మదనపల్లి పట్టణం, సిటీయం సమీపంలోని కొత్తపేటలో గురువారం ఎమ్మెల్యే ఏం నవాజ్ భాష చేతుల మీదుగా పారస్ డుంగాల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. మదనపల్లి పట్టణంలో ప్రముఖ వస్త్ర వ్యాపారులైన దిలీప్ కుమార్ సోదరుడు డుంగాల్ ఏడాది కిందట అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన జ్ఞాపకార్థంగా కొత్తపేట పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఉచితంగా స్వచ్ఛమైన తాగనీరును అందించేలా ప్లాంటును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవాజ్ భాషా మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో అనేక సంవత్సరాలుగా ప్రముఖ వస్త్ర వ్యాపారులుగా గుర్తింపు పొందిన దిలీప్ సోదరులు సేవా కార్యక్రమాల్లో రాణిస్తున్నట్లు తెలిపారు. స్వర్గీయ డుంగాల్ పేరుతో ఏర్పాటు చేసిన చారిట బుల్ ట్రస్ట్ పేద ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాం, తట్టి శ్రీనివాసులు రెడ్డి,రాటకొండ గురు ప్రసాద్, వరదారెడ్డిగారి నారాజ రెడ్డి, ఓం ప్రకాష్, క్లబ్ సెక్రటరీ సుబ్బు, డిఆర్ తులసి ప్రసాద్ ,డిఆర్ శ్రీధర్ ,బోర్వెల్ సుధాకర్, ఇర్ఫాన్ ఖాన్,ఫిర్దోస్ ఖాన్, పసుపు రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, వ్యాపారులు పాల్గొన్నారు.

## బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**డి హిరేహాళ్ సెప్టెంబర్ 7 (జనసూర్యశ్రీ.)** మండల పరిధిలోని కల్యం గ్రామంలో వున్న బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చాలా ఆకట్టుకున్నాయి విద్యార్థులు ఉట్టి కొట్టి హర్ష వ్యక్తం చేశారు ఇందులో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మా విద్యార్థులను ఈ విధంగా ట్రెడిషనల్ డ్రెస్సులలో చూడడం చాలా అనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ యం . వన్నూర్ స్వామి మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడు చదవడం రాయడమే



# గిరిజన ప్రాంతంలో జోరుగా కల్తీ వేట మాసం విక్రయం.

.వారపు సంతలే వీళ్ళ టార్గెట్.

.మోసలకు గురవుతున్న గిరినులు.



**అనంతగిరి (అల్లూరి జిల్లా) సెప్టెంబర్ 07 (జన సూర్య శ్రీ):–** అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి: శృంగవరపుకోట, బొడ్డవర, చిలకలగెడ్డ ( దాసరి తోట ) ప్రాంతాల నుండీ గిరిజన వారపు సంతల్లో కాశీపట్నం, డముకు, అనంతగిరి, సుంకర మెట్ట, లోతేరు, అరకు, ప్రాంతలకు జోరుగా టార్గెట్ పెట్టుకొని కేటుగాళ్ళు అడవి వేట మాంసం పేరుతో గ్రామ పంది మాసం, ఇతర మాంసంను మాసాలు కలిపి విక్రయిస్తున్నట్లు ప్రజలు వెల్లడించారు అడవి పంది, దుక్కు, ఇతర మాసం అనీ గ్రామ పంది మాసం వారానికి మూడు నుంచి నాలుగు రోజులు విక్రయం చేసి సొమ్ము చేసుకుంటున్నారు. మరి కొంత మంది కేటుగాళ్ళు వివిధ కొండిభ, వెంగడ, వాలసి, పెద్దబిడ్డ, మొదలగు గిరిజన గ్రామాల్లో గుట్టు చప్పుడుగా విక్రయిస్తున్నట్లు ప్రజలు తెలిపారు తక్షణమే సంబంధిత జిల్లా అధికారులు స్పందించి కల్తీ మాసం విక్రయిస్తున్న కేటుగాళ్ల పైన చర్యలు చేపట్టి గిరిజన ప్రజా ఆరోగ్యాన్ని,మనోభావాన్ని కాపాడాలని ప్రజలు వాపోతున్నారు.

## కన్నుల పండుగ గా కృష్ణాష్టమి వేడుకలు.

వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న యువకులు.





**లేపాక్షి ,సెప్టెంబర్ 7, (జన సూర్య శ్రీ):–** మండల పరిధిలోని రాజీవ్ నగర్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను కాలనీవాసులు కన్నుల పండుగగా నిర్వహించారు. గురువారం సాయంత్రం రాజీవ్ కాలనీలో వెలసిన శిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అందరిని అలరించారు .ఈ సందర్భంగా శ్రీకృష్ణుని చిత్రపటానికి పూలమాలలు వేసి విశేష పూజలు నిర్వహించారు అనంతరం వివిధ సాంస్కృతిక కార్యకలాపాలను నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భాగంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. యువకులు ఉట్టిని కొట్టేందుకు ఉత్సాహంగా కేరింతలు కొడుతూ ప్రయత్నించారు. ఉట్టిని కొట్టిన యువకులను అభినందించి వారికి బహుమతులు అందజేశారు. గురువారం పర్వదిన సందర్భంగా షిరిడి సాయిబాబా విగ్రహానికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో బిసల మానేపల్లి సర్పంచ్ నాగేంద్ర కుమార్, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు దేవానంద్, మండల బిజెపి కన్వీనర్ బద్రి ,మూర్తి, బాబు ప్రసాద్ ,నాగభూషణ, సాయిరాం, రాజు, గోవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవానంద్ మాట్లాడుతూ, రాజీవ్ నగర్ లో వెలసిన దండి మరిగమ్మ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..

హాజరైన ఎమ్మెల్యే నవాజ్ భాష, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి..





**మదనపల్లి సెప్టెంబర్ 7 (జనసూర్య శ్రీ )** : మదనపల్లె పట్టణం , అనపగుట్ట సమీపంలోని గోవర్ధనగిరిలో వెలిసి ఉన్న శ్రీకృష్ణుని ఆలయంలో గురువారం యాదవ కులస్తులచే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండి రాత్రి వరకు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ పర్యవేక్షణలో ఉదయం 5 గంటల నుండి అభిషేకాలు, 9 గంటలకు కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగాయి. 11 గంటల నుండి సంస్కృతిక కార్యక్రమాలు, 3 గంటలకు వసంతోత్సవం ఉట్లోత్సవం, స్వామి వారి ఊరేగింపు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నవాజ్ భాష పాల్గొని శ్రీకృష్ణ ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. అలాగే అతి త్వరలో శ్రీకృష్ణ దేవస్థానానికి రోడ్డు, కమ్యూనిటీ హాల్ భవనం పూర్తయ్యే విధంగా చొరవ చూపుతామన్నారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పెద్ద సంఖ్యలో పుర ప్రజలు, పాల్గొన్నారు. . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, తంబళ్ళపల్లి మల్లయ్య కొండ మాజీ చైర్మన్ కనుకొండ మద్దిరెడ్డి, సర్పంచ్ చిప్పిలి చలపతి, సాయి శేఖర్ రెడ్డి, తదిరులు పాల్గొన్నారు.

## రాయదుర్గం లో ముగిసిన ఎల్ఐసి భీమా వారోత్సవాలు

రాయదుర్గం సెప్టెంబర్ 7 (జనసూర్యశ్రీ ) రాయదుర్గం పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో భీమా వారోత్సవాలు ముగిశాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయదుర్గం ఎమ్మార్వో మారుతి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఇంటికి కుటుంబ రక్షణ కోసం జీవిత బీమా పాలసీ తీసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పెద్ద దిక్కు అయినా జీవిత బీమా సంస్థ నిధి సేకరణలో దూసుకుపోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదాయం సమకూర్చడంలో మొట్టమొదటి స్థానంలో జీవిత బీమా సంస్థ ఒకటిని తెలిపారు. మారుమూల గ్రామాల ప్రాంతాలకు వెళ్లి జీవిత బీమా ఆవశ్యకతపై ఏజెంట్లు నచ్చచెప్పి వివరించి కుటుంబ భద్రత కోసం పాలసీలు సేకరించి వారికి అన్ని విధాలా సహాయ సహకార అందిస్తున్న జీవిత బీమా సంస్థకు ప్రజలు వెన్ను దున్నుగా ఉండాలని కోరారు. అనంతరం జీవిత బీమా అవశ్యకతపై వ్యాసరచన పోటీ నిర్వహించిన విద్యార్థులకు తాహసిల్దార్ చేత బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మల్లికార్జునయ్య అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ విశ్వనాథ్ డెవలప్మెంట్ ఆఫీసర్లు కే రవికుమార్ టి శ్రీనివాసులు ఆఫీసర్లు ప్రమీలమ్మ రోజావతి పద్మావతి ఎల్ఐసి యూనియన్ లీడర్లు ఆదినారాయణ రెడ్డి కే రవీంద్ర గంగాధర సత్యనారాయణ ఎల్ఐసి ఏజెంట్లు లీడర్లు ఎం రామాంజనేయులు బ్రహ్మానంద కే మల్లారెడ్డి మల్లికార్జున జలంధర్ ఆచారి తోపాటు ఏజెంట్లు విద్యార్థులు పాల్గొన్నారు



# పర్‌ఫెక్ట్ మాస్ ఎంటర్‌టైనర్ జవాన్

జీరో సినిమాతో డిజాస్టర్ అందుకున్న బీటౌన్ బాద్‌షా షారుఖ్‌ఖాన్ లాంగ్ గ్యాప్ తర్వాత పఠాన్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై గ్రాండ్ రీఎంట్రీ ఇచ్చాడని తెలిసిందే. ఎప్పుడొచ్చామన్నది.. కాదన్నయ్యా.. బుల్లెట్ దిగిందా లేదా అంటూ ఈ సినిమాతో మరోసారి తన స్టామినా ఏంటో బాక్సాఫీస్‌కు రుచి చూపించాడు. పఠాన్ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తూనే.. తాజాగా జవాన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం భారీ అంచనాల మధ్య ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. దీపికా పదుకొనే కీ రోల్ పోషించింది. మూవీ లవర్స్, ఫ్యాన్స్ అంచనాలకు తగ్గకుండా సినిమా సక్సెస్‌ఫుల్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన అప్‌డేట్స్‌తో అర్థమవుతోంది. జవాన్ బాద్ షా నుంచి వచ్చిన మరో పర్‌ఫెక్ట్ మాస్ ఎంటర్‌టైనర్ అని.. స్క్రీన్‌ప్లే, అనిరుధ్ రవిచందర్ అందించిన బీజీఎం, షారుఖ్ ఖాన్ కిల్లింగ్ పర్‌ఫార్మెన్స్ సినిమాను మరో లెవల్‌కు తీసుకెళ్లాయని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. ఇక దీపికాపదుకొనే, షారుఖ్ కాంబో అంటే మినిమం హిట్ గ్యారంటీ. ఎప్పటిలాగే జవాన్‌లో కూడా దీపికాపదుకొనే తన స్టన్నింగ్ యాక్టింగ్‌తో అదరగొట్టేసిందని, ఆమె పాత్రకు మరెవరూ న్యాయం చేయలేరని అంటున్నారు సినీ జనాలు. షారుఖ్ ఖాన్ మోస్ట్ ఎంటర్‌టైనింగ్ కమర్షియల్ సినిమా.. దీపికా అద్భుతమైన నటనతో సినిమాకే స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిందని ట్రేడ్ సర్కిల్ టాక్. షారుఖ్, దీపికా కెమిస్ట్రీలో వచ్చే సాంగ్ సినిమాకే హైలెట్‌గా నిలుస్తుందంటున్నారు. మొత్తానికి ఈ సారి కూడా గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద జవాన్ కలెక్షన్లు భారీగానే ఉండబోతున్నాయని ఓపెనింగ్స్ డే టాక్ ద్వారా క్లారిటీ వచ్చేస్తుంది. జవాన్ టైటిల్ అనౌన్స్‌మెంట్ టీజర్‌తోపాటు సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేయడంలో కీలక పాత్ర పోషించాయడంలో ఎలాంటి సందేహం లేదు.



# దివ్యభారతి పాత్రలో తమన్నా

ఇప్పటి తరానికి దివ్యభారతి అంటే ఠక్కున గుర్తు రాకపోవచ్చు కానీ 90 దశకంలో పిల్లలు, యువకులుగా ఉన్న వాళ్ళు ఈ అమ్మడిని మర్చిపోవడం అంత సులభం కాదు. వెంకటేష్ బొబ్బిలిరాజాతో తెరకు పరిచయమై డెబ్యూతోనే బ్లాక్ బస్టర్ అందుకుని చాలా తక్కువ టైంలో టాప్ హీరోయిన్ గా ఎదిగింది.మోహన్ బాబు అసెంబ్లీ రౌడీ, చిరంజీవి రౌడీ అల్లుడు ఒకదాన్ని మించి మరొకటి సూపర్ హిట్లు కొట్టి విపరీతమైన డిమాండ్ తెచ్చి పెట్టాయి. తర్వాత నా ఇల్లే నా స్వర్గం, చిట్టెమ్మ మొగుడు లాంటి ఫెయిల్యూర్స్ మార్కెట్ ని ప్రభావితం చేశాక బాలీవుడ్ కే అంకితమైపోయింది. ఆమె చివరి చిత్రం ప్రశాంత్ తో చేసిన తొలిముద్దు. అనూహ్య పరిస్థితుల్లో చనిపోయిన దివ్యభారతి మరణం ఇప్పటికీ మిస్టరీగానే నిలిచిపోయింది. 1993 ముంబై తన స్వంత అపార్ట్ మెంట్ లో పై అంతస్థు నుంచి పడిపోయి ప్రాణాలు తీసుకుంది. భర్త సాజిద్ నడియాడ్ వాలా ప్రమేయం గురించి పోలీస్ శాఖ ఎలాంటి నిర్ధారణకు రాలేకపోయింది. ప్రమాదవశాత్తు జరిగిన యాక్సిడెంట్ గానే బుక్స్ లో ఉండిపోయింది. ఈ సంఘటన ఆధారంగా మలయాళంలో దిలీప్ హీరోగా బాంద్రా అనే సినిమా రూపొందుతోందని మల్లువుడ్ టాక్. మిల్కీ బ్యూటీ తమన్నా దివ్యభారతిగా కనిపించనున్నట్టు వినికిడి. నేరుగా పేర్లను వాడకపోయినా అప్పటి ఘటన ఆధారంగానే బాలీవుడ్ చీకటి కోణాలను స్పృశించడంతో పాటు దివ్యభారతి మరణం వెనుక జరిగిన బయటికి తెలియని వాస్తవాలను చూపించబోతున్నట్టు తెలిసింది. బాంద్రా అధికారికంగా ఆ ప్లాట్ మీద తీస్తున్నామని దర్శకుడు అరుణ్ గోపీ చెప్పనప్పటికీ అక్కడి ఇండస్ట్రీ వర్గాల్లో మాత్రం దీని గురించే గొణుక్కుంటున్నారు. అందరికీ కనెక్ట్ అయ్యే ఛాన్స్ ఉంది కాబట్టి హిందీ తెలుగుతో సహా అన్ని భాషల్లో ప్యాన్ ఇండియా రిలీజ్ చేస్తారని సమాచారం. ఇది నిజమైతే లేట్ ఇన్నింగ్స్ లోనూ తమన్నాకు మరో ఛాలెంజింగ్ రోల్ దొరికినట్టే.

# ఓటీటీలోకి వచ్చేసిన రజనీకాంత్ 'జైలర్'

సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన పాన్ ఇండియా చిత్రం జైలర్ తమన్నా, రమ్యకృష్ణ కథానాయికలుగా నటించిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ సాధించింది. అనిరుధ్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని కళానిధి మారన్ నిర్మించాడు. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా రూ.650 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు రాబట్టింది ఈ చిత్రం. ఇక తమిళంలో ఈ మార్క్ అందుకున్న రెండో సినిమాగా జైలర్ నిలిచింది. తొలిస్థానంలో రోబో 2.%శీ% ఉంది. రోబో సీక్వెల్ ఈ రికార్డును పది రోజుల్లో అందుకోగా.. జైలర్ 18రోజుల్లో సాధించింది. అయితే ఆగష్టు 10న విడుదలైన ఈ చిత్రం నెల తిరగకుండానే ఓటీటీ లాక్ చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా తాజాగా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతుండగా.. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో వెల్లడించారు. ఇక ఈ సినిమా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో అందుబాటులో ఉంది. ఇదిలా ఉండగా.. 'జైలర్' విజయంతో చాలా ఖుషీగా ఉన్న సన్ పిక్చర్స్ యజమాని కళానిధి మారన్ సూపర్ స్టార్ రజనీకాంత్, దర్శకుడు నెల్సన్, సంగీత దర్శకుడు అనిరుధ్‌లకు చెక్‌తో పాటు ప్రతి ఒక్కరికి కారు బహుమతిగా ఇచ్చిన విషయం తెలిసిందే.





# కూతురి కోసం పోరాడే తండ్రి కథ

తెలుగు తెరపై బాయ్స్ నువ్వొస్తానంటే నేనొద్దంటాన, బొమ్మరిల్లు ఓయ్ వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు కథానాయకుడు సిద్ధార్థ్ ఆయన హీరోగా నటిస్తున్న కొత్త సినిమా చిత్తా ఈ చిత్రాన్ని రెడ్ జెయింట్ మూవీస్ ఈటాకీ ఎంటర్‌టైనమెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సేతుపతి సినిమా ఫేమ్ అరుణ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ గమనిస్తే.. కూతురు కోసం ఒక తండ్రి చేసే పోరాటమే ఈ సినిమా అని అర్థమవుతుంది. ఇక ప్రస్తుతం ఈ టీజర్ నెట్టింట వైరల్‌గా మారింది. కాగా ఈ మూవీని సెప్టెంబర్ 28న విడుదల చేయనున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఇక ప్రస్తుతం పోస్టు ప్రొడక్షన్స్ జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలో ప్రమోషన్స్ షూరు చేయనుంది.

Printer,Publisher and owned by: OGETI BHASKARA, printed at M/S Bhaskara publications,Bhairava nagar,anantapuramu, Andhra Pradesh,Published from Dno 5/134, 7th cross, Bhairava nagar,anantapuramu,515001. State editor:ogeti BhaskaraCell :9440520683Email.bhaskar.ogeti@gmail.com R.N.I.no-APTEL16159